

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 329 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 25 ఫిబ్రవరి 2025 | వెల : 4/-

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల




హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలో ఐదుగురు చొప్పున మొత్తం 10 మంది పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్‌ల పదవీకాలం ముగియనుంది. ఏపీలో పదవీకాలం ముగిసే వారిలో యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు, దువ్వారపు రామారావులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఎన్నికల సంఘం మార్చి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనుంది. మార్చి 10 నామినేషన్ల ప్రక్రియ,మార్చి 11 నామినేషన్ల పరిశీలన,మార్చి 13 నామినేషన్ల ఉపసంహరణ ఉండనుంది. మార్చి 20న పోలింగ్ అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొంది.



## మార్చి 30 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

- పార్టీ రాజ్యాంగం ప్రకారం సగానికి సగం రాష్ట్ర విభాగాలకు ఎన్నికలు జరక్క ముందే జాతీయ అధ్యక్షుడి ఎన్నికల చేపట్టరాదు
- ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి
- రాబోయే కొద్దివారాల్లో ఆరు రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికలు నిర్వహించే వీలుంది.
- జేపీ నడ్డా తొలుత 2019 జూన్ 17న పార్టీ వర్కింగ్ నేషనల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి 2020 జనవరి 20 వరకూ కొనసాగారు
- 2020 జనవరి 20న పార్టీ 11వ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.

## రాష్ట్ర సాధనలో పట్టభద్రులది

# కీలకపాత్ర



- ఫాంహౌస్‌లో కూర్చుని కేసీఆర్ కుట్రలు
- పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం
- రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారు
- "కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారు
- రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారు
- చదువుతున్న యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం
- కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్ల వడ్డీ

నిజామాబాద్/కరీంనగర్/మంచిర్యాల

తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారాస అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. "కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారు. చేసింది చాలు.. ఇక ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవాలని ప్రజలు ఆయనకు చెప్పారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌లో మార్పు రాలేదు. ఫామ్ హౌస్‌లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారు. పదేళ్లపాటు ఏమీ చేయని భారాస నేతలు.. ఇవాళ మమ్మల్ని తప్పుపడుతున్నారు. ఏడాదిలోనే మేం ఏమీ - మిగతా3లో



### ఆ తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# ఓట్లు అడగాలి

### రేవంత్‌కు కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

### రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయం

హైదరాబాద్

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. "డీఏలు, జీపీఎఫ్, పెండింగ్ బకాయిలు చెల్లించకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను రోడ్డున పడేస్తారా? ఉద్యోగులకు రోటీన్‌గా చెల్లించాల్సిన బిల్లుల్లోనూ సీలింగ్ పెట్టడం సిగ్గు చేటు. నిజాయతీగా పనిచేసే ఉద్యోగులకు ఏం సందేశం ఇస్తున్నారు? కళాశాలల యాజమాన్యాలపట్ల మీ తీరు దుర్మార్గం. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా వేధిస్తున్నారు. ఏప్రిల్, మే నెలలో బకాయిలు చెల్లిస్తామని కాలేజీ - మిగతా3లో

## 2025-26 ఆర్థిక సంవత్సరానికి


# 49 వేల కోట్లు

- ప్రభుత్వానికి పంచాయతీ రాజ్ అధికారుల ప్రతిపాదనలు
- గతేడాది కన్నా ఈసారి రూ.వెయ్యి కోట్లు అదనంగా బడ్జెట్ అంచనాలు
- ఈ బడ్జెట్‌లో ఎంపీపీ, జిల్లా పరిషత్ భవనాలకు నిధులు పెంచాలి
- ఈసారి బడ్జెట్ అంచనాల్లో అత్యధికంగా ఆపరేషన్, పథకాల నిర్వహణకు రూ.8,963.63 కోట్లు అవసర మవుతాయని అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక



హైదరాబాద్

పంచాయతీ రాజ్ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు రూపొందించింది రూ.49.44 వేల కోట్లతో బడ్జెట్ తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. గతేడాది కన్నా ఈసారి రూ.వెయ్యి కోట్లు అదనంగా బడ్జెట్ అంచనాలు పెట్టింది. ఈసారి బడ్జెట్ అంచనాల్లో అత్యధికంగా ఆపరేషన్, పథకాల నిర్వహణకు రూ.8,963.63 కోట్లు అవసర మవుతాయని అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో తెలిపారు. ఇందులో వేతనాలు, రిపేర్లు, మౌలిక వసతులు, గ్రిడ్ కు రూ.1,841.7 కోట్లు, విద్యుత్ వినియోగ చార్జీలకు - మిగతా3లో




## భారత్ మాటలలో కాదు... చేతల్లోను చూపిస్తోంది

- క్షమించండి.. అందుకే లేటుగా వచ్చా
- భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉంది
- "జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం
- వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది
- రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి.
- గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ



## ఏఐ కంటే మానవ మేధ గొప్పది

- ఎన్ని ఏఐలు వచ్చినా... ఐదుగురు మనుషులతో సమానం కాదు
- అన్ని రంగాల్లోనూ ఏఐ హవా
- ప్రభుత్వాలు సైతం ఏఐ బాట ద పడుతున్న వైనం
- ఏఐతో యాంత్రీకరణ తప్ప, సృజనాత్మకత ఉండదన్న నందన్ నీలేకని
- ఏఐ సృష్టించలేదు... అనుకరిస్తుందంటూ ఒక్క మాటలో తేల్చేసిన వైనం

## అసంపూర్తిగా కృష్ణా రివర్ బోర్డు సమావేశం


- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశం
- బోర్డు సమావేశంలో ఎలాంటి వాదనలు వినిపించకుండా వెళ్లిపోయిన ఏపీ అధికారులు
- నీటి ఇరు రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు నేడు సమావేశం
- చీఫ్ ఇంజనీర్ల సమావేశం అనంతరం రేపు మరోసారి బోర్డు ముందు ఇరు రాష్ట్రాల అధికారులు.




హైదరాబాద్:

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసరంగా ఏర్పాటు చేసిన సమావేశం అసంపూర్తిగా ముగిసింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని హైదరాబాద్ లోని జలసౌధలో ఏర్పాటు చేశారు.ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మన్ సమావేశానికి హాజరయ్యారు. అయితే బోర్డు సమావేశంలో ఎలాంటి వాదనలు వినిపించకుండా ఏపీ అధికారులు వెళ్లిపోగా, తెలంగాణ మాత్రమే తమ వాదనను వినిపించింది. దాంతో నీటి ఇరు రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు రేపు(మంగళవారం) సమావేశం కానున్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల కింద ఉన్న పంటలు, త్రాగునీటి అవసరాలపై వివరాలతో రావాలని ఇరు రాష్ట్రాలను కృష్ణ నదీ యాజమాన్య బోర్డు కోరింది. చీఫ్ ఇంజనీర్ల సమావేశం అనంతరం ఎల్లుండి మరోసారి బోర్డు ముందు ఇరు రాష్ట్రాల అధికారులు.మరోసారి భేటీ కానున్నారు.

# భారత్ మాటలలో కాదు... చేతల్లోను చూపిస్తోంది




**పట్నా/భోపాల్:** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు.

“10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను” అని మోదీ మాట్లాడారు.

భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. “జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయి” అని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపార రంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

**అది సూపర్ ఫుడ్..**
**ఏడాదిలో 300 రోజులు తీసుకుంటా: మోదీ**

మఖానా సూపర్ ఫుడ్ అని, అది ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. 365 రోజుల్లో 300 రోజులు అది తన ఆహారంలో భాగమయ్యేలా చూసుకుంటానని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న చాలామంది ప్రజలకు అల్పాహారంలో మఖానా ఉంటుందని, అంతర్జాతీయ స్థాయిలో దాని ఉత్పత్తి ఉండాలని పేర్కొన్నారు. సోమవారం బిహార్‌లోని భాగల్‌పుర్‌లో పర్యటించిన సందర్భంగా.. తన ఆహారపు అలవాటు గురించి చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వార్షిక బడ్జెట్‌లో నిర్మలాసీతారామన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ‘మఖానా బోర్డు ఏర్పాటుకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. ఈ బోర్డు ద్వారా ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలనూ పొందేలా బోర్డు చూస్తుంది’ అని మంత్రి వివరించారు. దీనికి గుర్తుగా భాగల్‌పుర్ కార్యక్రమంలో మోదీకి మఖానాతో చేసిన దండను వేసి గౌరవించారు.

**లాలూ వ్యాఖ్యలు.. మండిపడిన ప్రధాని**

దిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటనపై బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చేసి వ్యాఖ్యలను ఉద్దేశించి మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. “ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా నిర్వహణలో ఐక్యత కనిపిస్తోంది. భారతదేశ అద్భుతమైన వారసత్వాన్ని కాపాడేందుకు, భవిష్యత్తు నిర్మాణం కోసం ఎన్డీయే ప్రభుత్వం అందరితో కలిసి పనిచేస్తోంది. ఆటవిక రాజ్యాన్ని ప్రోత్సహించే ఈ వ్యక్తులు మన వారసత్వాన్ని, విశ్వాసాలను ద్వేషిస్తున్నారు” అని బిహార్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దుయ్యబట్టారు. కుంభమేళాకు ప్రయాణికులు పోటెత్తడంతో ఇటీవల న్యూదిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 14వ నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో భక్తులు అక్కడకు చేరుకున్నారు. ఇతర రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో 18 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు. దీనిపై లాలూ ప్రసాద్ యాదవ్ స్పందిస్తూ.. కుంభమేళా అర్థంలేనిదని వ్యాఖ్యలు చేశారు. ఇదంతా బుజ్జగింపు రాజకీయమని ఆ విమర్శలను భాజపా తిప్పికొట్టింది. తాజాగా పీఎం స్పందించారు. ఇక ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో అక్కడి రాజకీయాలు వేడెక్కాయి.

## మార్చి 30 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ:** మార్చి 30వ తేదీలోగా బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీ రాష్ట్ర విభాగాల్లో ఎన్నికలు పూర్తికాగానే జాతీయ అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహిస్తారు. జేపీ నడ్డా వారసుడిగా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరగాల్సి ఉండగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, పెండింగ్‌లో ఉన్న బీజేపీ రాష్ట్ర విభాగాల ఎన్నికలు కారణంగా అది వాయిదా పడుతూ వచ్చింది. పార్టీ రాజ్యాంగం ప్రకారం సగానికి సగం రాష్ట్ర విభాగాలకు ఎన్నికలు జరక్క ముందే జాతీయ అధ్యక్షుడి ఎన్నికల చేపట్టరాదు. ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి. రాబోయే కొద్దివారాల్లో ఆరు రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికలు నిర్వహించే వీలుంది. జేపీ నడ్డా తొలుత 2019 జూన్ 17న పార్టీ వర్కింగ్ నేషనల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి 2020 జనవరి 20 వరకూ కొనసాగారు. 2020 జనవరి 20న పార్టీ 11వ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకూ పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకూ ఆయన ఆ పదవిలో కొనసాగారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకూ, కుషబావు థాకరే 1998 నుంచి 2000 వరకూ, బంగారు లక్ష్మణ్ 2000-2001, కె జానా కృష్ణమూర్తి 2001-2002, ఎం వెంకయ్యనాడు 2002-2004, రాజ్‌నాథ్ సింగ్ 2005-2009, 2013-2014, నితిన్ గడ్కరి 2010-2013, అమిత్‌షా 2014-2017, 2017-2020 వరకూ పనిచేశారు. జేడీ నడ్డా 2020 నుంచి పార్టీ అధ్యక్షుడి పదవిలో కొనసాగుతున్నారు.

# వివాదంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా?



**ఢిల్లీ :** సీఎం రేఖా గుప్తా వివాదంలో చిక్కుకున్నారా? అంటే అవుననే అంటున్నారు ప్రతిపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను సీఎం రేఖా గుప్తా అవమానించారని ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఏం జరిగింది?

ఢిల్లీ సీఎం కార్యాలయంలో బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులైన అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని, ఆ ఫొటోల స్థానంలో మహాత్మా గాంధీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ ఫొటోలను ఉంచినట్లు ఆప్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఆప్‌నేత, ఢిల్లీ మాజీ సీఎం అతిషీ మర్లేనా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫొటోల్ని పోస్ట్ చేశారు. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లో తాను సీఎంగా ఉన్న సమయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయని, నూతన సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖాగుప్తా ఆ ఫొటోల్ని తొలగించి వాటి స్థానంలో రాష్ట్రపతి, ప్రధాని ఫొటోలు పెట్టారని పేర్కొన్నారు. ఇదే అంశంపై అతిషీ మర్లేనా మీడియాతో మాట్లాడారు. బీజేపీ దళిత వ్యతిరేకి. తాజాగా,ఘటనతో ఆధారాలతో సహా భయట పడింది. తమ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఢిల్లీ ప్రభుత్వ కార్యాలయాల్లో భగత్ సింగ్,అంబేద్కర్ ఫొటోలు పెట్టేలా ఆదేశాలు జారీ చేశారు. అధికారంలోకి వచ్చిన బీజేపీ యాంటీ దళిత్ ఎజెండాతో ముందుకు సాగుతుంది. అంబేద్కర్,భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని విమర్శలు గుప్పించారు.

**ఆప్‌కు భయం పట్టుకుంది**

ఆ ఆరోపణల్ని సీఎం రేఖాగుప్తా స్పందించారు. తన కార్యాలయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయంటూ ఆప్ చేస్తున్న ఆరోపణల్ని ఖండించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ అసెంబ్లీ సమావేశాల్లో నాడు పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ నివేదికలను సభలో ప్రవేశపెడతామని ఆదివారం సీఎం రేఖాగుప్తా ప్రకటించారు. ఆ ప్రకటనకు ఆప్ భయపడిందని, ప్రజల్ని మభ్య పెట్టేలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. మీరెన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా.. కాగ్ నివేదికపై అసెంబ్లీలో చర్చ జరిగి తీరుతుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రభుత్వ అధిపతి ఫొటో పెట్టకూడదా? దేశ రాష్ట్రపతి ఫొటో పెట్టకూడదా? జాతిపిత గాంధీజీ ఫొటో పెట్టకూడదా? భగత్ సింగ్, అంబేద్కర్ మన మార్గదర్శకులు. అందుకే ఢిల్లీ ముఖ్యమంత్రిగా, ప్రభుత్వ అధిపతిగా, మేం వారి ఫొటోలు పెట్టేందుకు స్థలం కేటాయించాం. ఆప్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం నా పని కాదు.నేను ప్రజలకు జవాబుదారీగా ఉంటానని స్పష్టం చేశారు.

## దగ్గరవుతున్న థాకరేలు..
## పెళ్లి వేడుకలో మళ్లీ కలుసుకున్న సోదరులు



**ముంబై:** రాజకీయంగా విడిపోయిన కజిన్ బ్రదర్స్ శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ థాకరే మరోసారి కలుసుకున్నారు. ముంబైలోని అంధేరిలో ఆదివారంనాడు జరిగిన ప్రభుత్వ అధికారి మహేంద్ కల్యాణ్కర్ కుమారుడి వివాహానికి వీరిరువురూ హాజరయ్యారు. ఉద్ధవ్ థాకరే, ఆయన భార్య రష్మిని రాజ్ థాకరే కలుసుకోవడంతో ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుంటూ అహ్లాదంగా కనిపించారు. గత రెండు నెలల్లో పెళ్లి వేడుకల్లో థాకరే సోదరులు కలవడం ఇది మూడోసారి. దీంతో వీరి కలయికకు రాజకీయ ప్రాధాన్యం ఉండవచ్చంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. కొద్దికాలంగా ఇటు అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో లుకలుకలు మొదలయ్యాయనే ప్రచారం జరుగుతోంది. కూటముల్లో చీలకలు అనివార్యం కావచ్చుని చెబుతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరుగనుండటం, ఆయా పార్టీలు సొంతంగా బరిలోకి దిగుతామని ప్రకటిస్తున్న క్రమంలో థాకరే సోదరులు ఇటీవల వరుస కార్యక్రమాల్లో కలుస్తుండటం పలు ఊహాగానాలకు దారితీస్తోంది. ఇద్దరు సోదరులు తిరిగి చేతులు కలుపుతారనే ప్రచారం జరుగుతోంది. అవిభక్త శివసేనను 2005లో రాజ్‌థాకరే విడిచిపెట్టాడు. 2006లో సొంతంగా ఎంఎన్ఎస్ పార్టీని స్థాపించారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏలో భాగస్వామిగా ఉన్న శివసేన (యూబీటీ) 20 సీట్లు గెలుచుకోగా, ఎంఎన్ఎస్ ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. రాజ్‌థాకరే కుమారుడు కూడా ఓటమి చవిచూశాడు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు శివసేన (యూబీటీ) ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, రాజ్‌థాకరేను ఎంఎన్ఎస్ కలుపుకొని వెళ్తుందా, కలిసి పనిచేసేందుకు ఇద్దరు సోదరులు ముందుకు వస్తారా అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.

# నేపాల్‌కు 10 లక్షలమంది భారతీయులు



మహాశివరాత్రి.. ‘హరహర మహాదేవ..శంభో శంకర’ అంటూ శివనామస్మరణలతో మారుమోగనున్న శివాలయాలు. భక్తిపావశ్యంలో శివభక్తులు మునిగితేలే వేళ.. నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయానికి లెక్కకుమించినంతమంది భారతీయులు తరలివెళ్లనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించేందుకు భారత్ నుంచి సుమారు పది లక్షల మంది భక్తులు తరలివెళు తున్నారు. భాగమతి నది ఒడ్డున ఉన్న ఐదవ శతాబ్దపు ఈ ఆలయంలో శివరాత్రి పూజలు నిర్వహించేందుకు నాలుగువేల మంది సాధువులతో పాటు, వేలాదిమంది భక్తులు తరలివస్తున్నారని పశుపతినాథ ఆలయ ట్రస్ట్ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి నిర్వహణకు సన్నాహాలు పూర్తయ్యాయని పశుపతి ట్రస్ట్ ప్రతినిధి తెలిపారు. శివరాత్రి రోజున భక్తుల భద్రతకు 10 వేల మంది భద్రతా సిబ్బందిని నియమించారు. అలాగే 5,000 మంది స్వచ్ఛంద సేవకులను భక్తులకు సేవలు అందించనున్నారు. మహాశివరాత్రి నాడు తెల్లవారుజామున 2.15 గంటలకు పశుపతినాథ్ ఆలయం తెరుచుకుంటుందని, ఆలయంలోని నాలుగు ద్వారాల నుండి భక్తులు మహాశివలింగాన్ని దర్శనం చేసుకునేందుకు అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో మద్యం, మాంసం, చేపల అమ్మకం, వినియోగాలను నిషేధిస్తూ ఖాట్మండు జిల్లా పరిపాలన కార్యాలయం నోటీసు జారీ చేసింది. సోమవారం నుండి గురువారం వరకు ఈ నిషేధం అమలులో ఉంటుంది. దీనిని ఉల్లంఘించిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. హిమాలయాలు శివుని నివాసమని హిందువులు ప్రగాఢంగా నమ్ముతారు. నేపాల్‌లో పెద్ద సంఖ్యలో శైవులు ఉన్నారు. వీరు శివుణ్ణి ప్రధానంగా ఆరాధిస్తుంటారు.

## మహాకుంభమేళాపై సోషల్ మీడియాలో
## తప్పుదారి పట్టించే కంటెంట్.. కేసులు నమోదు



**ఇంటర్నెట్ డెస్క్:** మహాకుంభమేళాపై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను సోషల్ మీడియాలో పెట్టిన వారిపై కేసులు నమోదు చేసినట్టు మహాకుంభ్ డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు. మొత్తం 140 సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు వెల్లించారు. ఇక రాబోయే మహా శివరాత్రి పండుగకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు కూడా ఆయన వెల్లడించారు. మహాకుంభ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎంత పెద్ద జన సందోహానికైనా తాము పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉన్నట్టు భరోసా ఇచ్చారు. ఇక కుంభమేళా సందర్భంగా ఆదివారం నాటి వరకూ త్రివేణి సంగమంలో దాదాపు 62 కోట్ల మంది పుణ్య స్నానాలు చేశారని ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇక ప్రయాణికుల రద్దీ నిర్వహణ కొరకు అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రత కోసం పలు చర్యలు తీసుకున్నారు. ఇక వచ్చే మహాశివరాత్రికి కూడా భారీగా భక్తజన సందోహం మహాకుంభ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. శివరాత్రి రోజు స్నానాలకు సంబంధించి మహాకుంభ ప్రాంతంలో భారీ ఏర్పాట్లు చేశారు. అదనపు భద్రతా సిబ్బందిని నియమించాము. అన్ని చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేశాము. పుణ్యస్నానికి కొచ్చిన ప్రయాణికులు వేచి చూసేందుకు హోల్డింగ్ ఏరియా కూడా సిద్ధం చేశాము” అని తెలిపారు. రద్దీ కారణంగా అవాంఛిత ఘటనలు జరగకుండా రైళ్లకు సంబంధించి ఎక్కడిక్కడ అనౌన్స్‌మెంట్లు వినిపించేలా స్పీకర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోల రగడ..
## ఢిల్లీ అసెంబ్లీలో తొలిరోజే హైడ్రామా



**న్యూఢిల్లీ:** బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చాక సోమవారం మొదలైన తొలి అసెంబ్లీ సమావేశాల మొదటిరోజే సభలో హైడ్రామా చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, షహీద్ భగత్ సింగ్ ఫోటోలను తొలగించారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ విపక్ష నేత అతిషి ఆరోపించారు. బీజేపీ దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని అన్నారు. దీంతో అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. అతిషికి మద్దతుగా విపక్ష సభ్యులు సైతం నిరసకు దిగడంతో ఉభయ పక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. సభలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో స్పీకర్ విజేందర్ గుప్తా జోక్యం చేసుకుని విపక్ష నేతలను మందలించారు. ఇది కర్టెసీ అడ్రెస్ అని, దీనిని రాజకీయ వేదక చేయవద్దని కోరారు. సభ సజావుగా సాగాలని విపక్షాలు కోరుకోవడం లేదని, సభా కార్యక్రమాలను అడ్డుతగిలే ఉద్దేశంతో వచ్చినట్టు కనిపిస్తోందని అన్నారు. సభ గౌరవాన్ని కాపాడాలని సూచించారు. అధికార, విపక్ష సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో సభను 15 నిమిషాల పాటు స్పీకర్ వాయిదా వేశారు.

**సీఎం స్పందనిదే..**

సీఎం కార్యాలయం నుంచి అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలు తొలగించారంటూ విపక్షం చేసిన ఆరోపణను ముఖ్యమంత్రి రేఖాగుప్తా తిప్పికొట్టారు. అంబేద్కర్, భగత్ సింగ్‌ను అడ్డుపెట్టుకుని తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆప్‌ను విమర్శించారు. ప్రభుత్వాధిపతుల ఫోటోలు పెట్టవద్దా? దేశ రాష్ట్రపతి ఫోటో ఉంచొద్దా? జాతిపిత గాంధీజీ ఫోటో పెట్టవద్దా? అని ప్రశ్నించారు. అంబేద్కర్, భగత్ సింగ్ ఎంతో గౌరవనీయులని, దేశానికి మార్గ నిర్దేశకులని అన్నారు. వారికి కూడా కార్యాలయంలో చోటు ఉంటుందన్నారు. ‘‘ఈ గది (సీఎం కార్యాలయం) ఢిల్లీ సీఎం గది. వాళ్లకి సమాధానం చెప్పడం నా పని కాదు. నేను ప్రజలకు జవాబుదారీని” అని అన్నారు.

## ఏఐ కంటే మానవ మేధ గొప్పది

ఇప్పుడు దాదాపు ప్రతి రంగాన్ని ఏఐ (కృత్రిమ మేధ) టెక్నాలజీ శాసించే పరిస్థితి నెలకొంది. ఏఐతో పనులు సులువుగా నెరవేరుతుండడంతో, ప్రభుత్వాలు సైతం ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని ఆలోచనలు మరోలా ఉన్నాయి. మీరు ప్రపంచంలోని ఏఐలు అన్నింటినీ తీసుకురండి... కానీ ఐదుగురు మనుషులు కలిసి పనిచేసిన దాంతో సమానం కాదు అని అన్నారు. ఏఐ కంటే మానవ మేధ గొప్పదని మీరే అంటారు అని వ్యాఖ్యానించారు. బొత్తిగా తెలియని సాంకేతిక నైపుణ్యాల కోసం పాకులాడడం కంటే, ఏఐ ప్రతిఫలించలేని స్వీకరణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఏఐ ఎంతో యాంత్రికమైన వ్యవస్థ అని, ఇది మానవ శక్తిని పూర్తిగా భర్తీ చేయలేదని అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, మనిషికి మాత్రమే సాధ్యమైన అంశాలు కొన్ని ఉంటాయని... పరస్పర సహకారం, సృజనాత్మకత, సానుభూతి, నాయకత్వం వంటి విషయాల్లో మానవ శక్తిని ఏఐ అధిగమించలేదని నందన్ నీలేకని వివరించారు. ఏఐ ఎంత యాంత్రికంగా మారుతుందో, మానవ గుణాలు అంత విలువైనవిగా మారతాయని పేర్కొన్నారు. ఏఐ ఎప్పుడూ సృష్టించలేదని, కేవలం అనుకరిస్తుందని నందన్ నీలేకని ఒక్క మాటలో తేల్చేశారు.

# రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర

-మొదటిపేజీ తరువాయి

చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. పదేళ్లపాటు నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చిన వాటి మీద వాళ్లే కేసులు వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చింది. 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. గత ప్రభుత్వం పదేళ్లపాటు టీచర్లకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదు. మా ప్రభుత్వం రాగానే వాటిని పూర్తిచేశాం.

**నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా 65 ఐటీఐలు**

చదువుతున్న యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. టాటా సంస్థతో కలిసి 65 ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చాం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. క్రీడల్లో యువత రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చి రూ.2కోట్ల ప్రోత్సాహక నగదు అందజేశాం. క్రికెటర్ సిరాజ్‌కు ఎన్నో మినహాయింపులతో గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చాం. పారా అథ్లెట్, వరంగల్ బిడ్డ జివాంజీ దీప్తికి ఇంటి స్థలం, రూ.25లక్షలు ఇచ్చాం.

**కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్ల వడ్డీ**

26.50లక్షల మంది రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ వచ్చి ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారు. ఆ అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. కేసీఆర్ పాలనలో ఏనాడూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రాలేదు. ఉద్యోగులు రిటైర్ అయితే వాళ్లకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ.8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. దేశంలో ఎవరూ చేయని సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. రాహుల్‌గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తిచేశాం. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థంగా నిర్వహించాం.

**భారాస ఎందుకు పోటీ చేయడం లేదు?**



భాజపా, భారాస మధ్య చీకటి ఒప్పందాలు కుదిరాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస ఎందుకు పోటీ చేయడం లేదు? ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌ను భాజపా కాపాడుతోంది. ఆ కేసును అడ్డుపెట్టుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస మద్దతు తీసుకుంటోంది. భాజపాకు మద్దతు ఇవ్వకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ తప్పదని వారిని బెదిరించారు. అమెరికాకు పారిపోయిన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును కేంద్రం ఎందుకు రప్పించడం లేదు? రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని కేంద్రాన్ని కోరితే ఎందుకు పక్కన పెట్టారు?ఈ-కార్ రేసింగ్ కేసులో ఈడీ అధికారులు కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?" అని రేవంత్ ప్రశ్నించారు.

ఎవరి గెలుపుకోసం కేసీఆర్ కుటుంబం పనిచేస్తోంది?

కరీంనగర్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించేందుకు ఎవరి ఓటు వేయాలో భారాస అధినేత కేసీఆర్ చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎవరి గెలుపుకోసం కేసీఆర్ కుటుంబం పనిచేస్తుందో చెప్పాలన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రేవంత్ మాట్లాడారు. "భారాస, భాజపా చీకటి ఒప్పందంలో భాగంగానే కాంగ్రెస్‌ను ఓడించాలని చెబుతున్నారు. 11వేల టీచర్ ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? భారాస పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు అప్పులు చేసే పరిస్థితి ఉండేది. 20వ తేదీ వరకు జీతాలు అడుక్కునే స్థాయికి ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం దిగజార్చింది"అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**తెలంగాణలో మోదీ ఉద్యోగాలు ఇచ్చింది ఇద్దరికే: సీఎం రేవంత్‌రెడ్డి**

మంచిర్యాల: తెలంగాణలో 8 మంది భాజపా ఎంపీలను గెలిపిస్తే కేంద్రం నుంచి వారు సాధించిందేటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడ్డాక 55వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాలలో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం మాట్లాడారు. "11 ఏళ్ల మోదీ పాలనలో రాష్ట్రానికి ఏం చేశారు? ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు?2014, 2019 ఎన్నికల ప్రచారంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని చెప్పారు. ఆ లెక్కన 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. తెలంగాణలో రెండు ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. ఒకటి కిషన్‌రెడ్డికి.. మరొకటి బండి సంజయ్‌కు. వీరికి కాకుండా ఇంకెవరికైనా ఇచ్చారా? ఇన్ని వేలమందికి ఉద్యోగాలు ఇవ్వని భాజపాకు ఓటు అడిగే హక్కు ఎక్కడిది? మా ప్రభుత్వం వచ్చాక మొత్తం 55,163 మందికి ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామకపత్రాలు అందజేశాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు టెట్ నిర్వహించాం. 11 వేల మంది టీచర్ల నియామకం చేపట్టాం. పోలీసుశాఖలో 15 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. 6వేలకు పైగా పారామెడికల్ సిబ్బందిని నియమించాం. నేను చెప్పింది అబద్ధమైతే మాకు ఓటు వేయొద్దు. నిజమని నమ్మితే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించండి

వాళ్లని దేశానికి రప్పించండి.. మేమేం చేయాలో అది చేస్తాం

గొర్రెల స్కామ్, ఫార్ములా ఈ-రేసు కేసులు పెడితే.. పేపర్లన్నింటినీ ఈడీ తీసుకెళ్లింది. ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డుపెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో భాజపా గెలిచింది. ఆ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును కేంద్రమంత్రి బండి సంజయ్ ఎందుకు భారత్‌కు రప్పించడం లేదు?వాళ్లని మన దేశానికి రప్పించండి.. ట్యాపింగ్ కేసులో ఏం చేయాలో మేం అది చేస్తాం. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అడ్డంగా పడుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఈటల కలిసి రాష్ట్రం అభివృద్ధి కాకుండా కుట్రలు చేస్తున్నారు. హైటెక్ సిటీ కట్టింది మేమే. ఫ్యూచర్ సిటీ కట్టేది కూడా మేమే" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# 37 కిలోమీటర్లు..24 స్టేషన్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణపై కీలక ప్రకటన వచ్చేసింది. ఇన్ని రోజులు ప్రతిపాదనలు, డీపీఆర్ అంటూ రకరకాల ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ఇప్పుడు మాత్రం హైదరాబాద్ మెట్రోరైలు సంస్థే అధికారికంగా ప్రకటించింది. స్టేషన్లు, విస్తరణ ప్రాంతాలు అన్నింటినీ మ్యాప్స్‌తోపాటు ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. మెట్రో రైలు మార్గాన్ని శంషాబాద్ ఎయిపోర్టు వరకు విస్తరించాలని ఎప్పటి నుంచే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వాలు ప్రకటించడమే తప్ప అధికారిక ప్రకటన రాలేదు. తొలిసారి హైదరాబాద్ మెట్రో సంస్థ దీనిపై స్పష్టమైన ప్రకటన చేసింది. రెండో దశ మెట్రో నాగోల్ నుంచి రాజీవ్ గాంధీ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు వరకు విస్తరించబోతున్నట్టు తెలిపారు. దాదాపు 37 కిలోమీటర్లు ఉండే ఈ రూట్‌లో 24 స్టేషన్లు రానున్నాయి. మెట్రో సంస్థ చెప్పినట్టు ఆ స్టేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ రూట్‌ను ప్రత్యేకంగా ఉంచోతున్నట్టు స్పష్టమవుతోంది. అందుకే స్టార్టింగ్ పాయింట్ కనెక్టింగ్ పాయింట్స్‌కు ఎయిర్‌పోర్టు అని ప్రత్యేకంగా మార్కింగ్ చేశారు. నాగోల్(ఎయిర్ పోర్టు), నాగోల్ ఎక్స్ రోడ్డు, అల్కాపురి, కామినేని హస్పిటల్, ఎల్బీనగర్(ఎయిర్ పోర్ట్), బైరమాల్‌గూడ, మైత్రీనగర్, కర్మాన్‌ఘాట్, చంపాపేట్, ఓవైసీ హస్పిటల్, డీఆర్డీఓ, కంచాన్ బాగ్, బాలాపూర్ రోడ్డు, చాంద్రాయన్ గుట్ట, బండ్లగుడ రోడ్, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, ఆరాంఘర్, న్యూ హైకోర్టు, గగన్ పహాడ్, శాతంరాయి, సిద్దాంతి, శంషాబాద్, కార్గో, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ లను ప్రత్యేక స్టేషన్‌లుగా చేయనున్నారు. ప్రస్తుతం సర్వీస్ అందిస్తున్న మెట్రో కేవలం 69 కిలోమీటర్లు మాత్రమే. ఇప్పుడు దాదాపు 161.4 కిలోమీటర్ల మేరకు విస్తరంచబోతున్నారు. దీంతో మొత్తం కలిసి 230 కిలోమీటర్లకుపైగా ప్రాంతానికి మెట్రో సర్వీస్లు అందుతాయి. ఇప్పటి వరకు ఢిల్లీ మెట్రో మాత్రమే ఎక్కువ దూరం సర్వీస్లు అందిస్తోంది. రెండో దశ పూర్తి అయితే ఢిల్లీ స్థాయికి హైదరాబాద్ మెట్రో చేరుకుంటుంది. హైదరాబాద్ ఏ మూల నుంచి ఏ మూలైనా వెళ్లేలా రెండో దశ మెట్రో విస్తరణ చేపడుతోంది ప్రభుత్వం. ఆ ప్లాన్‌తోనే డీపీఆర్ రెడీ చేసి కేంద్రానికి పంపించారు. కేవలం ఎయిర్ పోర్టు వరకే కాకుండా కొత్త నిర్మిస్తున్న ఫోర్త్ సిటీ వరకు కూడా సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఫోర్త్ సిటీ వరకు నిర్మించే కొత్త రూట్‌ను ఔటర్ రింగు రోడ్డు పై నుంచి తుక్కుగూడ, కొంగరకలాన్, రంగారెడ్డి కలెక్టరేట్ మీర్‌ఖాన్‌పేట వరకు కొత్తగా మెట్రో రూట్ నిర్మించనున్నారు. ఈ నిర్మాణంతోపాటు ఇప్పుడు ఉన్న రూట్‌లను పొడగించనబోతున్నారు. అంటే ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు ఉన్న కారిడార్-1 కేవలం 29 కిలోమీటర్లే ఉంది. దీన్ని మరో ఇరవై కిలోమీటర్లకు విస్తరిస్తారు. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు దాదాపు 13 కిలోమీటర్లు విస్తరిస్తారు. అటు ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఏడు కిలోమీటర్లు విస్తరిస్తారు. ఇలా ఈ కారిడార్ -1ను యాభై కిలోమీటర్ల వరకు విస్తరిస్తారు. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మధ్య ఉన్న రెండో కారిడార్ ప్రస్తుత నిడివి 11 కిలోమీటర్లే. దీన్ని దాదాపు 30 కిలోమీటర్ల వరకు పొడిగిస్తారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్లు విస్తరిస్తారు. జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు 22 కిలోమీటర్లు పొడిగిస్తారు. ఇదే రూట్‌లో అంటే ప్యారడైజ్ వద్ద ఉన్న స్టేషన్ నుంచి బోయిన్‌పల్లి, సుచిత్ర, మేడ్చల్ వరకు 23 కిలోమీటర్లు విస్తరిస్తూ కొత్త రూట్ వేస్తారు. మూడో కారిడార్ నాగోల్ నుంచి రాయదుర్గం వరకు ఉంది. 29 కిలోమీటర్లు ఉన్న ఈ కారిడార్‌ను కూడా ముప్పైకిపైగా కిలోమీటర్లు విస్తరిస్తారు. నాగోల్ రూట్‌ను శంషాబాద్‌వరకు పొడిగించడమే కాకుండా అక్కడ ఎల్బీనగర్‌కు అనుసంధానిస్తారు. అటు రాయదుర్గం మెట్రోస్టేషన్ నుంచి కోకాపేట నియోపోలీస్ లేఅవుట్ వరకు కొత్త రూట్ నిర్మిస్తారు. ఇలా హైదరాబాద్‌లో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికి చేరుకోవాలన్నా తక్కువ టైంలోనే చేరుకునేలా మెట్రో రూట్ సిద్ధం చేసి కేంద్రానికి పంపించారు. అక్కడి నుంచి అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించబోతున్నారు.

# ఇలా చేరి... అలా బయిటకు...

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఇమడలేకపోతున్నారు. బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన కోనేరు కోనప్ప.. కొన్ని నెలలకే ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇక నుంచి స్వతంత్రంగా ఉంటానని ప్రకటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతకు ప్రకటించలేదు. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్నకు మద్దతుగా ఉంటానని ప్రకటించారు. గతేడాది మార్చి 6న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కోనప్ప ఆ పార్టీలో ఇమడలేకపోయారు. కాంగ్రెస్ లో అంతర్గత రాజకీయాలు ఎక్కువగా ఉండటం.. తనను పట్టించుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.సిర్పూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే నంబర్ 1 నియోజకవర్గం. కేవలం నంబర్లోనే కాదు.. రాజకీయంగా కూడా అదే స్థాయిలో కొనసాగుతుంటుంది. ఎప్పుడూ ఏదో వ్యవహారంతో రాష్ట్రస్థాయిలో నిలుస్తుంది. కొద్ది రోజులుగా జరుగుతున్న వ్యవహారం కూడా అదే స్థాయిలో వేడెక్కించింది. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీ వీడతానని స్పష్టం చేశారు. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల వల్ల కొద్ది రోజులుగా పార్టీకి దూరంగా ఉంటున్నారు. జిల్లాకు చెందిన ఓ నేత, ఎమ్మెల్సీ దండే విఠల్ ఇద్దరూ కలిసి సిర్పూరు నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. కోనేరు కోనప్పను పక్కనపెట్టి మరీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ఇలా అన్నింటిలో కోనప్ప పాత్ర నామమాత్రంగా మారింది. ఈ వ్యవహారం నచ్చని కోనప్ప కాంగ్రెస్ వీడాలని నిర్ణయం తీసుకున్నారు.నియోజకవర్గానికి కేటాయించిన ఫ్లైఓవర్ రద్దు కావడం, గత ప్రభుత్వంలో ఆయన తీసుకువచ్చిన అభివృద్ధి పనులను సైతం పక్కన పెట్టడం కోనప్పను తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని అంటున్నారు. ఇలా తన పాత్ర నామమాత్రం కావడంతో వారం రోజుల కిందట సమావేశం ఏర్పాటు చేసిన కోనేరు కోనప్ప తాను ప్రజల మనిషిని అంటూ చెప్పుకొచ్చారు. పార్టీలతో సంబంధం లేదని ప్రజల మద్దతుతో గెలుస్తున్నాని స్పష్టం చేశారు. కాంగ్రెసు దొంగల గుంపుగా విమర్శిం చారాయన. సిర్పూర్ కాగజ్నగర్లో కొత్త బిచ్చగాళ్లు తిరుగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లా పట్టి నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే కోనప్ప పిలుపునిచ్చారు. తాను ఏ పార్టీలో చేరడం లేదని.. స్వతంత్రంగా ఉంటానని కోనప్ప ప్రకటించారు. కోనప్ప నుంచి ఇలాంటి ప్రకటన రావడంతో కాంగ్రెస్ అధిష్టానం ఉలిక్కిపడింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన పార్టీని వీడితే తీరని నష్టం జరిగే అవకాశం ఉందని గమనించిన కాంగ్రెస్ ఆయన పార్టీ వీడకుండా చర్యలు తీసుకుంది. సీఎం కార్యాలయం నుంచి కోనప్పకు ఫోన్ వచ్చింది. ముఖ్యమంత్రి కలవాలనుకుంటున్నారని శనివారం ఉదయం రావాలన్నది ఆ ఫోన్ సారంశం. సీఎంవో నుంచి ఫోన్ రావడంతో శనివారం ఉదయం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు కోనప్ప. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రులు సుదర్శన్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో ఉన్నారు. అంతా కలిసి గంటపాటు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఓ సారి బీఎస్పీ తరపున కూడా గెలిచిన ఆయన తర్వాత బీఆర్ఎస్ లో చేరి మరోసారి గెలిచారు. అయితే గత ఎన్నికల్లో బీజేపీ సిర్పూర్ లో విజయం సాధించింది. బీఎస్పీ తరపున ప్రవీణ్ కుమార్ పోటీ చేయడంతో భారీగా ఓట్లు చీలి ఆయన ఓడిపోయారు. ప్రవీణ్ కుమార్ కూడా పరాజయం పాలయ్యారు. తర్వాత ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ చేరడంతో అసంతృప్తికి గురైన కోనేరు కోనప్ప.. కాంగ్రెస్ లో చేరారు. అయితే కాంగ్రెస్ లో చేరినప్పటికీ.. తాను చెప్పిన పనులను మంజూరు చేయకపోవడంతో పాటు గతంలో నియోజకవర్గానికి తాను తీసుకువచ్చిన పనులు సైతం రద్దు చేస్తుండటంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ దండే విఠల్ సైతం ఇక్కడ రాజకీయంగా పాగా వేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, దండే విఠల్ మధ్య ప్రచ్ఛనయుద్ధం సాగుతోంది.నిన్న మొన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న కోనేరు కోనప్ప, ఆయన అల్లుడు శ్రీనివాస్ కలిసిపోయారు. కోనప్ప రాజకీయంగా ముందుకు సాగాలని చూసినా దండే విఠల్ కు పదవి ఉండటం, కోనప్పకి అలాంటిదేమీ లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. అదే సమయంలో అధిష్టానం నుంచి సరైన మద్దతు లేకపోవడంతో ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు. ఇటీవల ఓ సభలో తాను వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ రాజకీయ నిర్ణయమైనా ప్రజల ముందే తీసుకుంటానని స్పష్టం చేశారు. కేసీఆర్ దేవుడిలా వంతెన, రోడ్లు, అభివృద్ధి పనులు మంజూరు చేస్తే వాటిని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోనేరు కోనప్ప తిరిగి బీఆర్ఎస్ పార్టీకి దగ్గరయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

## మేడిగడ్డ వ్యవహారం.. కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్..

**హైదరాబాద్ :** మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరఫు అడ్వకేట్. అయితే, కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా.. పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది.

**అసలేం జరిగింది..**

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీష్ రావులను బాధ్యులను చేస్తూ రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. కేసీఆర్, హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది. అయితే, జిల్లా కోర్టు తన పరిధికి మించి ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు. భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. దీనిపై హకోర్టులో విచారణ జరుగుతుండగానే.. ఫిర్యాదుదారుడైన రాజలింగమూర్తి హత్యకు గురయ్యాడు. దీంతో పిటిషనరే చనిపోయాక.. పిటిషన్‌కు విచారణార్హత ఎలా ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అటు కేసీఆర్, హరీష్ రావు తరఫు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా? అని బీఆర్ఎస్ శ్రేణులతో పాటు.. సామాన్యుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

## 2025-26 ఆర్థిక సంవత్సరానికి 49 వేల కోట్లు

-మొదటిపేజీ తరువాయి

రూ.5,876.95 కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీకి చెల్లించాల్సిన వాటర్ చార్జీలు రూ.986.59 కోట్లు, మురుగునీటి శుద్ధి చార్జీలు రూ.1,98.81కోట్లు, రవాణా కోసం రూ.9.47 కోట్లు, వేసవిలో అమలు చేయాల్సిన పనుల కోసం రూ.50.7 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు చేశారు. అలాగే రాష్ట్ర ప్రణాళిక కింద పథకాలకు రూ.1,504.36 కోట్లు, నాబార్డు- ఆర్ఐడీఎఫ్?కు రూ.124.36 కోట్లు, మిషన్ భగీరథ పథకానికి రూ.979.07 కోట్లు, -టీడీడబ్ల్యూ ఎస్సీఎల్ చెల్లింపులకు రూ.4,048.29 కోట్లు, వేతనాల జీతాల కోసం రూ.319.26 కోట్లను బడ్జెట్ అంచనాల్లో పొందుపర్చారు.

**ఈసారి పెరిగిన అంచనాలు:**


ఈ బడ్జెట్‌లో ఎంపీపీ, జిల్లా పరిషత్ భవనాలకు నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని పంచాయతీ రాజ్ శాఖ కోరింది. 2024-25 సంవత్సరంలో రూ.11.08 కోట్లు బడ్జెట్ పెడితే 2025-26 సంవత్సరానికి రూ.728 కోట్లు కేటాయించాలని బడ్జెట్?లో పొందుపర్చారు. అలాగే, వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్ల మరమ్మతులకు అంచనాలు పెంచారు. నిరుడు వీటి కోసం రూ.200 కోట్ల కోసం ప్రపోజల్స్ పంపగా ప్రస్తుతం రూ.500 కోట్లకు పంపారు. మహిళా స్వయం సహాయక గ్రూపు సభ్యులకు బీమా కోసం గతేడాది రూ.55.41 కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్?లో 68.75 కోట్లు కావాలని ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో పేర్కొన్నారు. ఈసారి పంచాయతీ ఎన్నికలు ఉండడంతో ప్రత్యేకంగా రూ.3.25 కోట్లు అవుతాయని అంచనాలు రూపొందించారు.

## ఆ తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలి

-మొదటిపేజీ తరువాయి

యాజమాన్యాలను మళ్లీ మభ్యపెట్టడం ఎంత వరకు సమంజసం? ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టెక్కేందుకు మళ్లీ మోసపూరిత హామీలకు సిద్ధమవడం సిగ్గు చేటు. నిరుద్యోగ భృతి ఆశ చూపి 14 నెలలుగా ఒక్కొక్కరికి రూ.56 వేలు బకాయిపడి యువతను దగా చేశారు. ఏమాత్రం నిజాయతీ ఉన్నా యుద్ధ ప్రాతిపదికన ఆ బకాయిలు విడుదల చేయాలి. నేడే రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును కాలేజీ యాజమాన్యాల ఖాతాల్లో జమ చేయాలి. ఇవన్నీ విడుదల చేసిన తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలి. దగా హామీలు, మోసపు మాటలతో మభ్యపెడితే మోసపోయేందుకు పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ వర్గాలు సిద్ధంగా లేరు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు" అని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## భానుడి ఉగ్రరూపం...



**హైదరాబాద్ :** తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఈ ఏడాది చాలా త్వరగా ఎండా కాలం సీజన్ మె?దలైంది. జనవరి చివరి వారం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇక ఫిబ్రవరి నుంచి పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయటపట్టేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుండటంతో హైదరాబాద్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లోని రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం పూట ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు.రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మార్చి 1 నుంచి తెలంగాణ నిప్పుల కుంపటిగా మారటం ఖాయమని అంటున్నారు. రానున్న 5 రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత తక్కువగా ఉన్నా.. ఆ తర్వాత మాత్రం భానుడి భగభగలు తప్పవని అంటున్నారు. ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం 35.3 డిగ్రీల నుంచి 38.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో 38.1 డిగ్రీలు, నిర్మల్ జిల్లా గింగాపూర్‌లో 38.1 డిగ్రీలు, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దముద్నూర్‌లో 38 డిగ్రీల చొప్పున టెంపరేచర్ రికార్డయింది.ఇక ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. శుక్రవారం రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 16,293 మెగావాట్లు నమోదైనట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఇలా అత్యధిక డిమాండ్ నమోదవడం ఫిబ్రవరి నెలలో ఇది నాలుగోసారని చెప్పారు. గత ఏడాది మార్చి 8న అత్యధిక డిమాండ్ 15,623 మెగావాట్లు నమోదు కాగా.. ఫిబ్రవరి 5న 15,820 మెగావాట్లు నమోదై ఆ రికార్డును దాటేసింది. మళ్లీ ఈ నెలలోనే 10, 19 తేదీల్లో అంతకుమించి నమోదైనట్లు చెప్పారు.తాజాగా శుక్రవారం మళ్లీ అత్యధిక డిమాండ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎప్పుడూ మార్చిలో అత్యధిక డిమాండ్ నమోదయ్యేదని.. ఈసారి మాత్రం ముందే నమోదైనట్లు చెప్పారు. ఇక ఎండలకు బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఉదయం 11 తర్వాత బయటకు వెళ్లకపోవటమే మంచిదని సూచిస్తున్నారు. చల్లని ప్రదేశాల్లో ఉండాలని.. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

## సంపాదకీయం

# స్మార్ట్ ఫోన్ ప్రాణ మిత్రుడా!

స్మార్ట్ ఫోన్ లేని వాడు నేటి డిజిటల్ యుగపు మనిషే కాడు అనే విపరీతమైన రోజులు వచ్చాయి. ఇంటర్నెట్ వాడకపోతే మానసిక దిగులు పెరుగుతుంది. వాట్సాప్, ఫేస్‌బుక్‌లు చూడకపోతే ముద్ద దిగడం లేదు. స్మార్ట్ ఫోన్ జేబులో లేక పోతే క్షణం గడవడం లేదు. స్మార్ట్ ఫోన్‌ను ఇంట్లో మరచిపోతే ఊపిరి ఆగినంత పని అవుతుంది. అన్నింటి కన్నా స్మార్ట్ ఫోన్ మిన్న అయిపోయింది. ఇటీవల విదేశీ విశ్వవిద్యాలయం చేసిన సర్వేలో ఆసక్తికరమైన, ప్రమాదకరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. తమ ఆప్త మిత్రుల కన్న స్మార్ట్ ఫోన్ మిన్న అని 37 శాతం మంది అభిప్రాయపడగా, తమ తల్లిదండ్రుల కన్న స్మార్ట్ ఫోన్ ముఖ్యమని 29 శాతం యువత తెలుపడం మన స్మార్ట్ ఫోన్ బలహీనతను స్పష్టం చేస్తున్నది. మూడు నెలల పిల్లాడు సహితం స్మార్ట్ ఫోన్ బొమ్మ చూపకపోతే ముద్ద మింగడం లేదు. మన ముఖ్యమైన విధులను సహితం పక్కన పెట్టి స్మార్ట్ ఫోన్ సామాజిక మాధ్యమ సాగరంలో ఈదుతున్నాం. నేడో రేపో స్మార్ట్ ఫోన్ సొరచేపగా మారి మన భవిష్యత్తును మింగేయ చూస్తున్నది. స్మార్ట్ ఫోన్ ఎంత మాయ చేస్తున్నది ? నాతో నేను మాట్లాడడమే ఎప్పుడో మానేసా. అమ్మనాన్నలతో ముచ్చట్లు లేవు, స్నేహితులు పలుచబడుతున్నారు. ఒంటరితనం మానసిక వ్యాధిగా మారుతున్నది. చికాకు పెరుగుతున్నది. అన్నం తినాలని పించదు. మైదాన ఆటలు అంతరించి పోతున్నాయి. ఏకాగ్రత మంటగలుస్తున్నది. మానవ సంబంధాలు పలుచబడి పోతున్నాయి. భార్య సహితం పరాయి స్త్రీగా మిగిలి పోతున్నది. భార్యను భర్తకు, తల్లిని పిల్లకు, తండ్రిని కొడుక్కు, విద్యార్థిని చదువుకు దూరం చేస్తున్నది. తల్లితండ్రులు అవసరాలను తీర్చే యంత్రాలుగా మారిపోయారు. స్మార్ట్ ఫోన్ ప్రమాదకరంగా మారి మానసిక, సమయ ఒత్తిడిని పెంచుతూ, ఆదుర్దా, నిరాశ, అనవసర ఆవేశాలకు ఆజ్యం పోస్తున్నది. మన సాధారణ ప్రవర్తనను కొన్ని మాసాల్లో మార్చివేయగల అతి తెలివిగల ఎలక్ట్రానిక్ సాధనంగా స్మార్ట్ ఫోన్ ఫోజులు కొడుతున్నది. ముఖ్యమైన పనిలో నిమగ్నమైన మరు క్షణమే ఫోన్ రింగ్ లేదా సామాజిక మాధ్యమ అలెర్ట్స్ మన దృష్టిని లాగేసుకుంటున్నాయి. “ఆలిని వదలగలను కాని నా అందాల ఫోన్ సుందరిని వదలలేను” అనే అకాలాలు వచ్చాయి. మనీ పర్సు కూడా అవసరం లేదంటూ స్మార్ట్ ఫోన్ కాలర్ ఎగరేస్తున్నది, మనిషిని కట్టు బానిసను చేస్తున్నది. మన స్మార్ట్ ఫోన్ హిత శత్రువును జేబులో, టేబుల్ మీద, కప్ బోర్డులో లేదా చాలా దూరంగా పెట్టి మీ పనులు చేయడం ప్రారంభించండి. మీకే అర్థం అవుతుంది, ఏది మనకు విజయాన్ని, అధిక ఉత్పాదకతను పెంచుతుందో లేదా ఏది వైఫల్యాలను అంటకడుతుందో తెలుస్తుంది. స్మార్ట్ ఫోన్ జేబులో ఉన్నపుడు పని అసలే జరగదు. జేబుపై పెడితే 25 శాతం జరుగుతుంది. డ్రాలో వేస్తే 40 శాతం ఫలితాలు నమోదు అవుతాయి. దూరం పెడితే మన సామర్థ్యానికి తగిన గరిష్ట ఉత్పాదకత రికార్డు అవుతుంది, విజయాలను వెంట వెంటనే బహూకరిస్తుంది. అనగా ఫోన్ దూరం అయిన కొద్దీ విజయాలు మనకు దగ్గరవుతాయి. విధి నిర్వహణ లేదా చదుకునే సమయాల్లో స్మార్ట్ ఫోన్/సందేశాలు/కాల్స్ అందనంత దూరంగా, ఆఫ్ చేసి పెట్టండి. సన్నిహిత వాట్సాప్ గ్రూపుల మినహా ఇతర అనవసర గ్రూపుల నుండి తొలగిపోదాం. వార్తల యాప్‌లను సాయంత్రం వరకు దూరం పెడదాం. అతి ముఖ్యమైన కాల్స్ మాత్రమే చేద్దాం లేదా రిసీవ్ చేసుకుందాం. విడియో గేమ్స్, ఆడియో వ్యర్థ సమాచారాలకు దూరంగా ఉందాం. మనకు అత్యవసరం అనుకున్నపుడు మాత్రమే అవసర సమాచారం కోసం గూగులమ్మ తలుపులు తెరుద్దాం. ప్రతి అనవసర ప్రకటనలు లేదా సూచనలకు సమాధానాలు ఇవ్వవద్దు. అవసరమైన ఆడియో లేదా వీడియోలను మాత్రమే ఉపయోగిద్దాం. సామాజిక మాధ్యమాలు మన మెదడును తినేస్తున్నాయి. మనల్ని బుద్ధిహీనులుగా మారుస్తున్నాయి. స్మార్ట్ ఫోన్ సాధనానికి స్వల్ప విరామమిచ్చి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం, వ్యాయామానికి సమయం ఇవ్వడం, స్నేహితులతో అప్పుడప్పుడూ మాట్లాడడం, అమ్మనాన్నల ఆప్యాయతను రుచి చూడడం, భార్యతో కాలక్షేపం చేయటం, ఏకాగ్రతతో చదవడం లాంటివి చేసి చూడండి, మీకే తెలుస్తుంది మీ మనసు ఎంత తేలిక అవుతుందో, మానసిక ఒత్తిడి దిగిపోతుందో. అందరికీ రోజుకు 1440 నిమిషాలు, 86,400 సెకన్ల సమయం మాత్రమే ఉంది. మీరు దీనిలో ఎంత సమయం స్మార్ట్ ఫోన్ వినియోగానికి వెచ్చిస్తున్నారో అంచనా వేయండి. కొంత మంది 500 నుండి 600 నిమిషాల వరకు ఫోన్‌తోనే సంసారం తేస్తున్నారు. వీరికి అపజయాలు నిర్ధారణ అయినాయి. ఫోన్‌ను పక్కన పెట్టి పనిపై ఏకగ్రత పెంచండి. ఫోన్లో వ్యాసాలు/పుస్తకాలు చదవండి, విద్య విషయాలు సేకరించండి, ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొండి. స్మార్ట్ ఫోన్ అంటే అందరికీ ఇష్టమే, కాని అది మన భవిష్యత్తును పాతాళంలోకి నెట్టకుండా చూసుకొండి. ఫోన్ యాప్ ఆవిష్కర్తలు చాలా తెలివైన వారు. మన ఏకాగ్రతకు తెలియకుండానే గాలం వేసి లాగేసుకోగలవు. స్మార్ట్ ఫోన్ పై పరిమిత ప్రేమను పెంచుకోండి. మన ఉత్పాదకత మన ధ్యాస మీదనే ఆధారపడుతుంది. మన ధ్యాసను ఫోన్ ధ్వంసం చేసి మనల్ని చేతగాని వాడిగా మారుస్తుంది. మన ధ్యాసను మన అదుపులో పెట్టుకోవడానికి స్మార్ట్ ఫోన్‌కు పని వేళల్లో తాత్కాలికంగా విడాకులు ఇవ్వండి. జీవితాలను విజయ తోరణాలతో నింపేయండి. స్మార్ట్ ఫోన్ సాధనాన్ని స్మార్ట్‌గా వాడండి, స్మార్ట్‌గా సమాజంలో/చదువుల్లో/విధి నిర్వహణలో పేరు తెచ్చుకోండి.

# పట్టభద్రుల్లో మైనారిటీ ఓట్లే కీలకమా?



ప్రస్తుతం జరుగబోతున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నమోదు కోసం చివరి వరకు ఇచ్చిన అవకాశంలో మొత్తం 3 లక్షల 80 వేల పైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఇందులో దాదాపు 50 నుండి 60 వేల వరకు మైనారిటీ ఓట్లు ఉన్నాయని ఓటరు లిస్టులు చెబుతున్నాయి. త్వరలో జరగబోయే ఎన్నికలలో వీరు కీలకం కాబోతున్నారని కొన్ని సర్వే లెక్కల ద్వారా తెలుస్తుంది. ఈ మధ్య మైనారిటీ వర్గ విద్యావంతుల టిం కరీంనగర్ ఎంఎల్‌సి నియోజకవర్గంలోకి వచ్చే అన్ని జిల్లాలలోని యువత, అధ్యాపకుల శాంపిల్ సర్వే, మైనారిటీ వర్గ పెద్దలు, విద్యార్థులు అభిప్రాయాల ద్వారా జరిపిన కొన్ని విశ్లేషనల్లో తేలిన విషయం వలన చివరికి మైనారిటీ ఓట్లు గెలుపోటములను తారుమారు చేయబోతున్నారు. ఈ నియోజక వర్గ పరిధిలో మొత్తం నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 13 నూతన జిల్లాలున్నాయి. ఇందులో ముస్లిం ప్రాబల్యం ఉన్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, బైంసా, బోధన్, జగిత్యాల, కోరుట్ల లాంటి పట్టణాల్లోని యువత ప్రభావం చూపనుంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎంఎల్‌సి కోసం పోటీపడుతున్నది మొత్తం 56 మంది. అయితే ఇందులో నలుగురే చివరి వరకు పోటీలో ఉండవచ్చు. అయితే ముస్లిం వర్గం సెక్యులర్ పార్టీలకు, సెక్యులర్ వ్యక్తులకే మద్దతిస్తాయి. కాబట్టి ప్రతిసారి దాదాపు కాంగ్రెస్ పార్టీకు, బిఆర్ఎస్ పార్టీకే మద్దతుగా నిలిచాయి. ఈసారి వీరు ఏవరికి మద్దతిస్తారనేది సాధారణ జనాలకు అంతుపట్టడం లేదు. పోటీలో ఉన్న ముఖ్యనాయకులు సైతం వీరి నాడీపట్టలేకపోతున్నారు. కొందరు తమకే అనుకూలంగా ఉంటారని భావిస్తున్నప్పటికీ చివరికి వారి అంచనాలు తారు మారయ్యే సందర్భాలున్నాయి.

వాటిని ఒకసారి పరిశీలించినట్లయితే ఈసారి బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిని ప్రకటించక పోవడంతో కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటారని అనుకుంటే అది ఈసారికి మాత్రం అనుమానంగానే ఉంది. దీనికి కారణం కొన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా ముస్లిం వర్గం నుండే స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉండి సాధ్యమైనంత వరకు ఓట్లకోసం ప్రయత్నం నడుస్తుంది. గెలవకున్నా సరే ఓట్లు మాత్రం తప్పకుండా చీలిపోతాయి. దీనితో పాటు బిఆర్ఎస్ పార్టీ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌కి కూడా మైనారిటీ ఓట్లు పడనున్నాయి. తాను చేసిన సేవా కార్యక్రమాల వలన కొందరు ప్రజలు, బిఆర్ఎస్ పార్టీలోని మైనారిటీ వర్గం ఈయనకు అనుకూలంగా ఉంది. ఇలా మైనారిటీ ఓట్లు చీలుతుండడంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి కొంతమేరకు నష్టమే జరుగుతుంది. మరొక విషయమేమంటే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, మంత్రులు చొరవ తీసుకొని మైనారిటీ నాయకులతో ఎన్నో సభలు నిర్వహిస్తున్నప్పటికీ అసలు గ్రాడ్యుయేట్ ఓటర్లు, విద్యావంతులు కాకుండా పార్టీ కార్యకర్తలతో సభలు నిర్వహిస్తున్నామనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు.

దీనికితోడు కాంగ్రెస్ అభ్యర్థికి ముందునుండి మైనారిటి వర్గ నాయకులతో పెద్దగా పరిచయాలు లేకపోవడంతో అనుకున్నంత శాతం ఓట్లు రాకపోవచ్చని అంచనా! ఈ కారణాలతో 30 నుండి 40 వేల ఓట్ల ప్రభావంతో గెలుపోటమి తారుమారు కావచ్చు! ఆదే సందర్భంలో ఆల్ ఇండియా పార్టీ తరపున పోటిలో ఉన్న బిఆర్ఎస్ నాయకుడు రవీందర్ సింగ్‌కు మైనారిటీ ఓట్లు అధిక శాతం వచ్చినట్లైతే సింగ్ గెలిచే అవకాశాలు కూడా పెరిగిపోతాయి. దీనికి తోడు రవీందర్ సింగ్ మరో వర్గం ఓట్ల కోసం మరికొంత కష్టపడాల్సి ఉంటది. ఇలా వీరిద్దరికి కాకుండా మైనారిటీ ఓట్లు స్వతంత్రంగా నిలబడ్డ ముస్లిం అభ్యర్థికి పడతాయని చాలా మంది నమ్ముతున్నప్పటికీ వాస్తవంగా తేలిన విషయమేమంటే ఈయనకి కూడా మొత్తం ఓట్లు పడవు. గెలిచే అవకాశం లేదని, ఓటు వృథా చేయవద్దని కొందరు ముఖ్య మైనారిటీ నాయకుల హితబోధతో ముస్లిం అభ్యర్థికి మొత్తం ఓట్లు రాలేని పరిస్థితి నెలకొంది. ఓట్లు వేసేది విద్యావంతులు, పట్టభద్రులు కావున చాలా తెలివిగా ఆలోచించి గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థి వైపే చివరకు మొగ్గు చూపుతారని తెలుస్తుంది. బిసి అభ్యర్థుల తరపున ముగ్గురు నలుగురు బలమైన అభ్యర్థులు పోటీలో ఉండడం వలన బిసి వర్గం ఓట్లు ఖచ్చితంగా ఒకే అభ్యర్థికి రావడం కష్టమే! ఇందులో ఒక అభ్యర్థి బహుజన సమాజ్ పార్టీ తరపున గట్టి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఈ వర్గ అభ్యర్థులు మైనారిటీ ఓట్ల మీద ధ్యాస పెట్టలేకపోతున్నారు. ఇలా ప్రధాన పోటీదారులు ప్రణాళిక లేకుండ, ఓట్లను పొందలేక గెలిచే అవకాశం ఉన్నవారు కూడా ఓటమి చవిచూడవచ్చు! దాదాపు 50 వేల పైన అధిక సంఖ్యలో ఉన్న మైనారిటీ ఓట్లు ఒకే అభ్యర్థికి వచ్చినట్లైతే వంద శాతం విజయాన్ని ముద్దాడవచ్చు. ఈ లెక్కను పసిగట్టలేని సదరు అభ్యర్థులు మైనారిటీ ఓట్లను రాబట్టడంలో ఇప్పటి వరకైతే సఫలం కాలేదనే చెప్పాలి.

అందరూ పైపైనే ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి లేదా మాజీ మేయర్ సింగ్ గట్టి ప్రయత్నం చేస్తే అధిక శాతం మైనారిటీలు ఒకే వైపు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వీరెవరూ ఆ ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వాన్ని పాలిస్తుంది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వీరి ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మలుచుకునే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌కి కూడా కాంగ్రెస్ అభ్యర్థి నూతనంగా రాజకీయాల్లో అడుగుపెడుతున్నారు. కావున ఈ విషయంపై దృష్టి పెట్టలేకపోతున్నారు. మైనారిటీ శాఖ మంత్రి లేకపోవడం కూడా కొంతమేరకు కారణం కావచ్చు. మరొక విచిత్రమేమంటే చాలా చోట్ల సభలలో పార్టీలకు సంబంధించిన మైనారిటీ కార్యకర్తలు తరలివస్తుంటే ఎవరికి వారు పక్కా గెలుస్తామని ధీమాలో ఉన్నారు. కాని నిజమైన పట్టభద్రులు ఆ సభలలో లేరనేది గుర్తించలేకపోతున్నారు. మైనారిటీ వర్గంలోని విద్యావంతులతో, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ముఖ్య నాయకులను ఒప్పించే ప్రయత్నం చేయగలిగితే ప్రధాన పోటీదారులకు ఫలితం ఉంటుంది.

# భక్తుల కోరికలు నెరవేర్చే వేములాడ రాజన్న



వేములవాడ పుణ్య క్షేత్రంలో వెలసిన దేవుడు వేములవాడ రాజన్న గా తెలుగు నాట ఎంతో ప్రసిద్ది. ఈ ఆలయానికి పౌరాణిక, చారిత్రిక ప్రాముఖ్యత ఎంతో ఉంది. వేముల వాడ పూర్వ నామం లేంబుల వాటిక. కాలక్రమంలో “లేంబుల వాడ” గా ఆ తర్వాత “వేముల వాడగా” రూపాంతరం చెందినది. ఈ ఆలయాన్ని చోళ రాజులలో ప్రముఖుడైన రాజ రాజ నరేంద్రుడు నిర్మించినట్లు చరిత్రకాధారాలున్నాయి. క్రీ.శ. 750 నుండి 175 సంవత్సరాలపాటు చాళుఖ్యులు, ఇక్ష్వాకులు. పరి పాలించినట్లు ఇక్కడ లభ్యమైన చారిత్రక ఆదారాలను బట్టి తెలుస్తున్నది. ఒకనాడు ఈ ప్రాంతం శైవ, వైష్ణవ, జైన మతాలకు కేంద్రంగా వుండేదని తెలుస్తున్నది. అనంతర కాలంలో ఈ ప్రాతం కాకతీయుల, డిల్లీ సుల్తానుల ఆధీనంలో వున్నట్లు చరిత్రను బట్టి తెలుస్తున్నది. రాజ రాజేశ్వరుని వేములవాడ రాజన్న అని ప్రేమతో పిలుచు కుంటారు. ప్రధాన ఆలయంలో రాజరాజేశ్వరునికి కుడి వైపున రాజ రాజేశ్వరీ అమ్మవారు, ఎడమ వైపున లక్ష్మి సమేత గణపతి ఉన్నారు. ఆలయ ముఖ ద్వారం పై గజలక్ష్మి, సింహ ద్వారానికి ఎదురుగా అనంత పద్మనాభ స్వామి ఆలయం వున్నది. ఆలయం చుట్టూ బాల రాజేశ్వర, విఠలేశ్వర, ఉమామహేశ్వర, బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయాలున్నాయి. సమీపంలో నగరేశ్వర, వేణుగోపాలస్వామి మొదలగు ఆలయాలున్నాయి. జగన్మాత స్వరూపిణి అయిన బద్ది పోచమ్మ ఆలయం కూడ వున్నది. దేవాలయం ప్రక్కనే వున్న ధర్మకుండం (పుష్కరిణి) చాల పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. దక్ష యజ్ఞ సమయంలో వీరభద్రుని చేతిలో చేతులు కోల్పోయిన సూర్యభగవానుడు, ఈ పుష్కరిణిలో స్నానం చేయగా చేతులు వచ్చాయని పురాణ గాథ. దేవేరి శ్రీ పార్వతీ రాజరాజేశ్వరీదేవి సమేతుడై శ్రీ రాజరాజేశ్వరుడు లింగరూపంలో వెలసి నిత్య పూజలందు కుంటున్నాడు. శ్రీ కాశీనగరి, చిదంబరపురి, శ్రీశైల, కేదారాది శివక్షేత్రాల వలె వేములవాడ క్షేత్రం మహిమాన్వితమై భక్తకోటిని తరింప జేస్తున్నది. లేంబాల వాటికగా, భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా నామాంతరాలు కలిగివున్న ఈ క్షేత్ర ప్రశస్తి భవిష్యత్తోత్తర పురాణంలోని రాజేశ్వర ఖండంలో పేర్కొన బడింది. కృత యుగంలో దేవేంద్రుడు లోక కంటకుడైన వృత్తాసురుడు అనే రాక్షసుని సంహరించి తదనంతరం సంక్రమించిన బ్రహ్మహత్యా పాతకం తొలగించేందుకు పలు క్షేత్రాదులు తిరుగుతూ వేములవాడ క్షేత్రానికి విచ్చేసి ధర్మకుండ పుష్కరిణిలో స్నానమాచరించి స్వామివారిని అర్చించి పునీతుడైనట్టు రాజేశ్వర ఖండంలో వివరించ బడింది. త్రేతాయుగంలో దక్షుడు గంధమాదన పర్వతంపై యజ్ఞం చేయగా, శివ యజ్ఞ భాగలేమితో యున్న మంత్ర పూతమైన హవిస్సును సూర్యుడు తీసుకొని తన నిజబాహువులు కోల్పోయాడట. శతవత్సరముల అనంతరం సూర్యుడు విప్రుల సూచనలపై ఈ క్షేత్రంలో స్వామివారిని ఆరాధించి తిరిగి బాహువులు పొందినట్లు, అందుకే ఈ క్షేత్రానికి భాస్కర క్షేత్రమని పేరు వచ్చినట్లు పురాణాంతర్గత కథనం. దండకారణ్య ప్రాంత సంచారణ సమయంలో శ్రీ సీతారామ లక్ష్మణులు, అరణ్య వాసంలో పంచ పాండవులు ఈ క్షేత్రాన్ని సందర్శించి పూజలు చేసినట్లు, స్వామివారి కృపకు పాత్రులైనట్లు స్థలపురాణ విదితం. కాశీ, చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వరం లను పావనం చేసిన తరువాత శివుడు వేములవాడ వేంచేసాడని పురాణ కథనం. ఏ ఆలయంలోలేని ప్రత్యేక సాంప్రదాయం ఈ ఆలయంలో వున్నది. పిల్లలు పుట్టని దంపతులు పిల్లలు కలగాలని స్వామి వారికి మొక్కుకొని, పిల్లలు కలిగాక ఆ బాలునితో, ఒక కోడె దూడను తెచ్చి, ఆలయం చుట్టు తిప్పి ముందున్న స్థంబానికి కట్టి వెళతారు. దీన్నే కోడే మొక్కు అంటారు. కోడే దూడను తెచ్చుకోలేని దూర ప్రాంతం వారి సౌకర్యార్థం ప్రస్తుతం ఇక్కడ ఆ సమయానికి కోడే దూడలను అద్దెలకు ఇస్తారు. మహా శివ రాత్రి వంటి పర్వ దినాలల్లో కోడే మొక్కు చెల్లించుకొనే వారి సంఖ్య వేలలో వుండడాన్ని బట్టి చూస్తే ఈ ఆలయ ప్రాశస్త్యం ఎంత గొప్పదో తెలుస్తుంది. అదే విధంగా స్వామివారికి బెల్లం సమర్పించడం కూడ ఇక్కడున్న మరో ఆచారం. మరెక్కడాలేని మరో ఆచారం కూడ ఇక్కడ మరొకటి వున్నది. రోగాల బారిన పడిన లేక ఇతర కష్టాల బారిన పడిన స్త్రీలు రాజరాజేశ్వరునికి మొక్కుకొని అవి తీరాక ఆది బిక్షువు అడుగు జాడల్లోనే జీవితాంతం బిక్షాటన వృత్తిగా చేసుకొని, పార్వతిగా మహా శివునికే అంకితమై పోతారు. అలాంటి వారు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో వుంటారు. శివరాత్రి రోజున మూడు లక్షలకు పైగా భక్తులు రాజరాజేశ్వర స్వామిని సేవించుకుంటారు. ఆ రోజున ప్రత్యేక పూజలు జరుపుతారు. వంద మంది అర్చకులతో మహాలింగార్చన జరుపుతారు. అర్ధరాత్రి వేళ శివునికి ఏకాదశ రుద్రాభిషేకం చేస్తారు. రాత్రివేళ దీపాలంకరణలతో దేవాలయం దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

వేములవాడ కరీంనగర్‌కు 36 కిమీల దూరంలో కరీంనగర్ – కామారెడ్డి దారిలో ఉంటుంది. హైదరాబాద్ నుంచీ, కరీంనగర్ నుంచీ ఎక్స్ ప్రెస్ బస్సులు నడుస్తుంటాయి. ఈ నెల 25నుండి 27వరకు మహా శివరాత్రి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. 26న బుధ వారం ఉదయం 3.30నుండి 3.40వరకు ఆలయ శుద్ధి, మంగళ వాద్యాలు, 3.40నుండి 4.20వరకు సుప్రభాతం, 4.30నుండి 6వరకు ప్రాతః కాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం, 7గంటలకు టిటిడి మరియు 8గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన పట్టు వస్త్రాల సమర్పణ, సాయంత్రం 4గంటలకు శివ దీక్షా స్వాముల దర్శనం, 6.05గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణ మంటపంలో మహా లింగార్చన, రాత్రి 11.35కు లింగోద్భవ కాలమందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు.

# బెల్లంపల్లి యూనియన్ నాయకుడిని ముందస్తు అరెస్టు..





**బెల్లంపల్లి,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉదయం 6 గంటలకు మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ ను అక్రమ అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులతో ఆటో డ్రైవర్ల ఉద్యమాన్ని ఆపలేరు. ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలు సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చే వరకు ఉద్యమం ఉధృతం చేస్తాం.మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఫ్రీ ఇవ్వడం వల్ల ఉపాధి కోలిపోయి కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.20 లక్షలు మంచిరాల వేదికగా ప్రకటించాలని తెలిపారు. ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలు సంవత్సరానికి 12,000 ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్,ఇండ్లు లేని ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,లేనియెడల రానున్న సర్పంచ్ ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికలలో ఆటో డ్రైవర్ల సత్తా ఏంటో చూపిస్తామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఇప్పటికే రాష్ట్రమంతా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు రేవంత్ రెడ్డికి కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. ఆటో డ్రైవర్ల ఓట్లు వారికి అవసరం లేదా ఇంతే మొండి వైఖరితో ఆటో డ్రైవర్ల కోసం ఆలోచించకపోతే స్థానిక సంస్థ ఎన్నికలలో ఓటమి తప్పదని హెచ్చరిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ కట్ట రాంకుమార్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.


## ఫిబ్రవరి 25న గైనకాలజిస్ట్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ..

**పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శ్రీధర్**




**పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి 24(సూర్యరేఖ)** ఫిబ్రవరి 25 న గైనకాలజిస్ట్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ జరుగుతుందని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (గైనకాలజిస్ట్) కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఫిబ్రవరి 25 న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆసక్తి గల వైద్యులు తమ దరఖాస్తు బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని,సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు (గైనకాలజిస్ట్)కు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని,ఇతర వివరాలకు 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహాశివరాత్రి ముస్తాబైన శివాలయాలు..



**కామారెడ్డి,ఫిబ్రవరి 24(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కామారెడ్డి జిల్లాలో శివాలయాలు ఆలయ కమిటీ సభ్యులు సిద్ధం చేస్తున్నారు. భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఆలయాల్లో ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా షామియాలు ఏర్పాటు చేస్తున్నారు.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మంగళవారం శివపార్వతుల కళ్యాణోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గాయత్రినగర్ విద్యుత్ నగర్ లో కాలనీలో వెలసిన శ్రీ మరకత మహాలింగేశ్వర స్వామి శివాలయం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.భక్తులకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఉదయం నుండి అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి నర్సింగరావు తెలిపారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని చండీ మంత్రాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు పరివార సభ్యులు తెలిపారు.

## అపోలో డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** హిల్ టాప్ కాలనీ సైనిక్ పురిలో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో డెంటల్ హాస్పిటల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నల్ల రాధ కృష్ణ ,డాక్టర్ రాహుల్ రెడ్డి,నవీన్ గౌడ్, మహేష్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలి





### మండల విద్యాధికారి యాదగిరి

**నిజాంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాల పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ టెక్నాలజీతో 5 కంప్యూటర్ సిస్టమ్ లను ప్రారంభించడం జరిగిందని మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...3,4,5, తరగతులలో చదవడం రాయడం రాని విద్యార్థులకు ప్రత్యేకంగా కనీస అభ్యాసన సామర్థ్యం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాంపేట ప్రాథమిక పాఠశాలని ఎంపిక చేయడం సంతోషకరమని,ప్రభుత్వం అందించిన 5 టెక్నాలజీ కంప్యూటర్ తో విద్యార్థులు సులువుగా పాఠాలు నేర్చుకుంటారన్నారు. జిల్లాలో నిజాంపేట ప్రాథమిక పాఠశాలని ఎంపికకు సహకరించిన స్టేట్ బృందానికి డివో,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ,శ్రీనివాస్,రాజేందర్, ప్రమీల, శ్రీలత,శ్రీకాంత్ గౌడ్, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.


## ఆదిత్య మెడికల్ అకాడమీని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం ఈసీఎల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య మెడికల్ అకాడమీని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ...నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.మంచిగా కోచింగ్ ఇచ్చి విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఆయన అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు మీర్పేట్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,భాను గౌడ్,హేమా మేడం,రాబిన్సన్, మహేష్ గౌడ్,నవీన్ గౌడ్,జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి మైనంపల్లికి ఆహ్వానం..



**నిజాంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని సోమవారం యాదవ కుల సంఘ సభ్యులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన చింతాకుల రాజు(40) మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామస్థుడు ప్రముఖ సంఘ సేవకుడు చల్మేటి నరేందర్ మృతుని కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు సిద్ధరాంరెడ్డి,గరుగుల సుధాకర్, గేరుగంటిబాబు,జాల పోచయ్య, మహేష్,బక్కోళ్ల నర్సింలు, పర్శరాములు,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలి..


**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్**



**నిజాంపేట,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థునుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు రమేష్,పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మీడియాతో మాట్లాడుతూ...విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని ఏబీవీపీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని,10వ తరగతి విద్యార్థినిపై ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన నేటికీ వారం రోజులు గడిచిన ఆలస్యంగా వెలుగులోకి రాకపోవడం దారుణమన్నారు.గ్రామంలోని కొందరు వారి సొంత ప్రయోజనాల కోసం మభ్యపెట్టి డబ్బులకు కక్కుర్తి పడి విద్యార్థికి అన్యాయం చేశారని ఆరోపించారు.ఇప్పటికైనా విద్యార్థినికి న్యాయం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సర్వేయర్ల రికార్డుల నిర్వహణ పటిష్టంగా చేయాలి..

**8మంది సర్వేయర్లకు ల్యాప్ టాప్ లను పంపిణీ చేసిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ**



**పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** భూముల సర్వే సరిహద్దు రికార్డుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలోని సర్వేయర్ల కు నూతనంగా 8 ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...సర్వేయర్లు పని తీరు మెరుగు పర్చుకోవాలని,వారి నాణ్యమైన పనితీరుకు దోహదపడే విధంగా నూతనంగా అందించిన 8 ల్యాప్ టాప్ లను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సర్వేయర్లు అనిల్, సునీల్, నరేష్, శ్రీనివాస్, కృష్ణప్రియ, రాధిక, రాజశేఖర్, చారి, రఘుపతి,సాయి చరణ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం..





**కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి,ని భారీ మెజార్టీతో గెలిపించాలి..**

**మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**నిజాంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్లు,ముఖ్య కార్యకర్తల విస్తృతసాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులను ప్రోత్సహించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి,ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కెసిఆర్ కుటుంబానికే లబ్ధి చేకూరిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పార్టీగెలుపు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,సరాఫ్ యాదగిరి,గజవాడ నాగరాజ్ ముత్యంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి,లింగం గౌడ్ యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్,వై. వెంకటేశం,కొమ్మాట సత్యనారాయణ,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, రాజిరెడ్డి,బాజా రమేష్, మహేష్,శ్రీనివాస్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ శివాలయంలో నేటి నుండి మహాశివరాత్రి మహోత్సవాలు





**ఉప్పల్,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** చిలుకానగర్ లో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ గాయత్రీ మాత, ఆంజనేయస్వామి దేవాలయం (శివాలయం) లో ఈ నెల 25వ తేదీ నుంచి 28 వరుకు మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ ఒక ట్రాక్టర్లు తెలిపారు.25 వ తేదీ మంగళవారం రాత్రి 07:00 గంటలకు ధ్వజారోహణం రాత్రి 7:30 ని లకు నందివాహన సేవ, 26 వ బుధవారం మహాశివరాత్రి రోజున ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు రుద్రభిషేకము, రాత్రి 9 గంటలకులకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 10:30 ని?లకు శేషవాహన సేవ,రాత్రి 12 గంటలకు లింగోద్భవ వేత మహన్యస పూర్వక రుద్రాభిషేకం,27వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు రథోత్సవము, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.28 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు వసంతోత్సవం, రాత్రి 8 గంటలకు ఉంజల సేవ,రాత్రి 10 గంటలకు ఏకాంత సేవ తదితర కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. భక్తులందరు ఆదకసంఖ్య లో పాల్గొని అ శివపార్వతుల ఆశీస్సులు పొందగలరని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ విజ్ఞప్తి చేశారు.

# త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం

**జీవితాంతం గుర్తుండిపోయే దివ్యక్షణం :**
**రేగళ్ళ సతీష్ రెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి 24 (సూర్య రేఖ)** లోక కళ్యాణార్థం స్నేహితులతో కలిసి ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా -2025 లో భాగమవడం, ఆధ్యాత్మికతను అనుభవించడం నిజంగా అద్భుతమని సాయి మల అయ్యప్ప దేవాలయం చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి అన్నారు. కాప్రా నుండి ప్రయోగరాజ్ కుంభమేళాలో మిత్రులతో కలిసి పాల్గొని త్రివేణి సంఘంలో పవిత్ర స్నానం చేశారు.వారణాసి కాశి దర్శనాలు సంపూర్ణంగా చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రేగళ్ళ సతీష్ రెడ్డి, భార్గవ చారి,గడ్డం శ్రీను,పంతులు నరసింహ, హరినాథ్ రెడ్డి,తేజ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి..

**అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి..**

**ప్రతి జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి**

**టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్**



**పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్,లు మాట్లాడుతూ...జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.జర్నలిస్టులందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి,ఉద్యోగుల మాదిరిగా ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు.కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని,ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని అన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని,ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని అన్నారు.అర్హత ఉన్న చిన్న,మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఉచిత బస్ సదుపాయం కల్పించాలని అన్నారు.రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్, నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా,సబ్బు సతీష్, చొప్పరి సుమన్,పూసాల రవి, జంగపల్లి సాగర్,సల్ఫాల ప్రశాంత్, శ్రీనివాస్, శోభన్, ప్రభాకర్, స్వామి,లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ ప్రాసెస్ పై అవగాహన కార్యక్రమం..

**కమిషనర్ అమరేందర్ రెడ్డి**



**తుర్కయంజాల్,ఫిబ్రవరి 24(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయములో ఎల్ ఆర్ ఎస్ అప్లికేషన్ ప్రాసెస్ పై అవగాహనా కార్యక్రమం సోమవారం విజయవంతంగా ముగిసినట్టు పుర కమిషనర్ అమరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సిడిఎంఏ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలక కమిషనర్, టౌన్ ప్లానింగ్,వార్డ్ ఆఫీసర్,లు,బిల్ కలెక్టర్లు, ఆర్ ఓ,ఆర్ఐలకు,ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ ప్రాసెస్ వేగవంతము చేయుటపై శిక్షణను ఇచ్చారు. అలాగే రెవిన్యూ,ఇరిగేషన్ ఆధికారులు కూడా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.వారికి కూడా ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్ వేగవంతముగా పూర్తిచేయలని చెప్పారు.

## మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యండి..



**మందమర్రి,ఫిబ్రవరి 24(సూర్యరేఖ)** ఈ నెల 27, 28 తేదీన నాగార్జునసాగర్ లో జరుగబోయే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మందమర్రి పట్టణ మాదిగ హక్కుల దండోరా పట్టణ ఇన్చార్జి కన్వీనర్ కోలుగురి విజయకుమార్,కో-కన్వీనర్లు సుద్దాల జనార్ధన్,బత్తుల సరిత,బచ్చలి భీమయ్య, లు పిలుపునిచ్చారు.సోమవారం మార్కెట్ ప్రాంతంలో మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చర్మకార సంఘాల నాయకులు ముసునూరి రామకృష్ణ, ముసునూరి చంద్రశేఖర్,బుంగ ప్రకాష్,లతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించగా బత్తుల సరిత, వినోద బొడ్డు వనిత కాంపల్లి లక్ష్మల చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ మాదిగ హక్కుల దండోరా పట్టణ ఇన్చార్జి కన్వీనర్ కోలుగురి విజయకుమార్ మాట్లాడుతూ...మాదిగ హక్కుల దండోరా సంఘం ఆవిర్భావం నుండి మాదిగ జాతి పక్షాన నిరంతరం పోరాడుతూ జాతికి రావాల్సిన హక్కుల కోసం పాలకులను ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తున్నామని అన్నారు.మాదిగలు భవిష్యత్తు రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ,రాష్ట్ర తెలంగాణ అధ్యక్షులు కొంగరి శంకర్,మాదిగ దళితరత్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు ఆధ్వర్యంలో జరుగు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కన్నూరి కృష్ణ, కొంకటి రవి,ఈ.బాబు,మల్లంపల్లి మల్లయ్య,చింతల రాజు,పోగుల రాజేష్,చందు, రాజు, వాసాల సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## నూతన రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి..



**శివంపేట,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** శివంపేట మండలం ఉసిరిక పల్లి నుండి వెల్దుర్తి వరకు నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను నర్సపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి పరిశీలించారు.ఉసిరికపల్లి వద్ద బిటి రోడ్డు పూర్తి కాగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరిశీలన చేశారు. ఎమ్మెల్యే వెంటే మాజీ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ హరికృష్ణ,మాజీ జిల్లా కో-ఆప్షన్ నెంబర్ మన్సూర్,శివంపేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రమణగౌడ్,బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## డిఎఫ్ఓ కలిసిన సామిల్ అండ్ టింబర్ డిపో అసోసియేషన్ సభ్యులు.




**కామారెడ్డి,ఫిబ్రవరి 24(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా సామిల్ అండ్ టింబర్ డిపో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం అడవి శాఖ అధికారి( డిఎఫ్ఓ) నికితని మర్యాదపూర్వకంగా కలిశారు.ఎన్ టిపిఎస్ ఆన్లైన్లో పర్మిట్లు ఆలస్యం గురించి లైసెన్సులు రెన్యువల్, ఇతర సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఆమెను కార్యవర్గ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో సామిల్ అండ్ టింబర్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పోతరాజు వెంకటేష్,ఉపాధ్యక్షులు బెజ్జంకి రజినీకాంత్,ఎండి వాజిద్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం.

**ఎంపీ డీకే అరుణ.**




**కామారెడ్డి,ఫిబ్రవరి 24(సూర్యరేఖ)** ఆరోగ్యారెంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మహబూబ్ నగర్ ఎంపీ భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు.కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఉపాధ్యాయులు బ్రాడ్ గేట్లకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని,ఇచ్చిన హామీలను నెరవేర్చలేక వాళ్ళ అభ్యర్థిని పెడితే ఎక్కడ ప్రశ్నిస్తారని భయంతో అభ్యర్థిని పెట్టలేదని అన్నారు.భారతీయ జనతా పార్టీ గెలిపించేందుకు భారత రాష్ట్ర సమితి అభ్యర్థిని పెట్టలేదని, కాంగ్రెస్ అంటుందని మరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని ఆమె ప్రశ్నించారు.తెలంగాణ భవిష్యత్తుకు ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రుడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు దిశా నిర్దేశం చేయనున్నాయని ఆమె అన్నారు. ఉపాధ్యాయులకు ఐదు డిఏలు ఎన్నికల ముందు క్లియర్ చేస్తామని, చెప్పి ఇప్పటివరకు ఒక్కటి కూడా చేయలేదన్నారు. పిఆర్సి ఇవ్వలేదని,సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయలేదని ఆరోపించారు.మహిళలకు 2500 పింఛన్ పింఛన్ల పెంపు ఉద్యోగాల భర్తీ నిరుద్యోగులకు 4,000 అభ్యర్థి అమ్మాయిలకు స్కూటీలపై చదువులకు రుణాలు ఇస్తామని ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆమె అన్నారు.సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 తర్వాత అన్ని హామీలు నెరవేరుస్తామని చెప్పిన 14 నెలలు దాటిన అమలు చేయలేదని ఆమె ఆరోపించారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుభవం లేని పాలన సాగిస్తున్నాడని హామీలను దృష్టి మళ్లించేందుకే రోజుకొక మాట మాట్లాడుతున్నాడని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం దీక్షిత్ భారత్ గా ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలను ఇచ్చిన తెలంగాణ ప్రజలు అభివృద్ధి కోసం ఇక్కడ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుతున్నారని ఆమె అన్నారు.భారతీయ జనతా పార్టీ మూడు ఎమ్మెల్సీ స్థానాలు నిలవబోతుందని జోస్యం చెప్పారు.గెలిచే అభ్యర్థులను ఓడించేందుకు డబ్బులు తీసుకుని టికెట్ ఇచ్చారు.అన్న ప్రచారాన్ని ఓవర్గం మీడియా చేస్తుందని ఇది మమ్ముట్టికి కుట్రలో భాగమేనని ఆమె అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేది భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లేనని పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ... మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బీబీ పాటిల్,మాజీ ఎమ్మెల్యే అరుణతార,కామారెడ్డి మెదక్ ఎమ్మెల్సీ ఇన్చార్జీలు గంగారెడ్డి మురళీధర్ గౌడ్,భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు కాసర్ల శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని సన్మానించిన డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు.



**కామారెడ్డి,ఫిబ్రవరి 24(సూర్యరేఖ)** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార నిమిత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఉమ్మడి నిజామాబాద్ పట్టణానికి వచ్చిన సందర్భంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ముఖ్యమంత్రిని శాలువా కప్పి సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డితో పాటు కామారెడ్డి జిల్లా నాయకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు..



**కామారెడ్డి,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గానికి అబ్జర్వర్గా విచ్చేసిన రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ అలీ ఘనంగా సన్మానించారు.అనంతరం ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ...నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ కరీంనగర్ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్ల రాజుతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు..



**శివంపేట,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** శివంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ మాన్ మహాగణాధిపతి,పార్వతీ సహిత సోమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 25వ తారీఖున గణపతి పూజ శివాభిషేకం,పార్వతి మాతకు పసుపు అలంకరణ శివరాత్రి ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు దేవాలయం తెరిచి ఉంటుంది.భక్తులు ఎవరైనా గర్భగుడిలోకి వెళ్లి ఒక గ్లాసు నీరు పోయాలంటే మాత్రం తప్పకుండా భారతీయ సాంప్రదాయ దుస్తులలో రావాలని ఆలయ పూజారి శాస్త్రుల రాజశేఖర్ శర్మ తెలిపారు. శివరాత్రి తదుపరి రోజు శివపార్వతుల కళ్యాణం ఉంటుందని ఎవరైనా ఆసక్తి ఉన్న భక్తులు అన్నదానంకి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ప్రసన్న హరికృష్ణకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్**



**మందమర్రి,ఫిబ్రవరి 24,(సూర్యరేఖ).** ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజూల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ బిడ్డ ప్రసన్న హరికృష్ణకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...60 శాతం పైగా ఉన్న బీసీ జనాభా నేడు చట్టసభల్లో 18 శాతం కూడా రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా తరతరాలుగా అన్యాయం జరుగుతూనే వస్తున్నదని, బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచడానికి పట్టభద్రులు కృషి చేయాలని కోరారు.విద్యావంతుడు, సామాజిక సేవకుడు ప్రసన్న హరికృష్ణ తను ఉద్యోగంలో ఉన్నప్పుడు తన వేతనంలో 30 శాతాన్ని సమాజ సేవకే ఉపయోగించటం,సమాజ సేవ కోసం తన ప్రభుత్వ ఉద్యోగానికి 18సం.ల సర్వీసు ఉండగానే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పట్టభద్రుల గొంతుకగా శాసనమండలిలో తన వాణి వినిపించే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు.ప్రస్తుతం రాష్ట్రంలో జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గెలిస్తే బిసిలకు రాజ్యాధికారం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి బహుజన బిడ్డ ప్రసన్న హరికృష్ణకు మొదటి,రెండోవ ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## వృద్ధులకు పెన్షన్లను నేరుగా బ్యాంకు ఖాతాలో వేయాలి..

**సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండీ జహీరుద్దీన్**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 24** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ డివిజన్లో వృద్ధులకు పెన్షన్లు అందడంలో సమస్యలు తలెత్తుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఎండీ జహీరుద్దీన్ అన్నారు.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్లు కలిసి సమస్యలను వివరించారు.ప్రధానంగా వృద్ధులు పెన్షన్ కలెక్షన్ పాయింట్ ద్వారా బ్యాంకు ద్వారా అందించాలని ఆయన కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానికంగా వృద్ధులు పెన్షన్లను పొందాలంటే బండ్లగూడ మున్సిపాలిటీ పోస్ట్ ఆఫీస్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కావున వారికి నేరుగా బ్యాంకు ఖాతా ద్వారా లేదా కలెక్షన్ పాయింట్ల ద్వారా అందించాలన్నారు.ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి..

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా..**



**శివంపేట,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వర్గం బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా కోరారు.గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాలను పట్టభద్రుడు గమనించి వారి అమూల్యమైన ఓటును వినియోగించు కోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.బీసీ కులగణన ద్వారా బీసీలకు జరిగే ప్రయోజనాన్ని ప్రత్యక్షంగా చెప్పనవసరం లేదని వారికి మంచి జరగాలని సమగ్ర సర్వే నిర్వహించారని ఆయన తెలియజేశారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు చేయూతగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పాటైన ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే నేనే నవీన్ గుప్తా అన్నారు ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ,500కి సబ్సిడీ గ్యాస్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన చూసి పట్టభద్రులు ఆలోచనతో మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్ రెడ్డికి వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నవీన్ గుప్తా విజ్ఞప్తి చేశారు.

## మంచిర్యాలకు చేరుకున్న సీఎం..






**సీఎంకు శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** భారీ పోలీసు బందోబస్తు నడుమ సీఎం రేవంత్ రెడ్డి, సహచర మంత్రులతో కలిసి సభాస్థలికి చేరుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేక్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. ఉద్యోగుల సమస్యలు తెలుసుకుని వారికి, ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తామని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఉద్యోగులకు పట్టభద్రులకు త్వరలోనే ఉద్యోగ కల్పన, అందరికీ ఉద్యోగాలు వచ్చేటట్టుగా చేస్తానని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పత్తికుంట చెరువును కాపాడాలని ప్రజావాణిలో కోరిన గణేష్ ఉత్సవ సమితి సభ్యులు..





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 24** గణేష్ నిమజ్జనాల నేపథ్యంలో చెరువులు పాడుకాకుండా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్,రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ ని కోరారు.ఈ మేరకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.అందులో భాగంగా పత్తికుంటలో కలుషిత నీటి వల్ల హనుమాన్ నగర్ డ్రైనేజీ సివరేజి నీటివల్ల గుర్రపు డెక్క పెరిగి నీరు పొల్యూషన్ అవుతుందని తెలిపినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో మానస హిల్స్,ఉర్జిత విల్లాస్ లాంటి వాటి వలన పత్తికుంట కలుషితం అయ్యే అవకాశం ఉందని,కాబట్టి ఇప్పుడే ముందుగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు గణేష్ ఉత్సవ సమితి తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు జి.బాబురావు,ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఈ.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్ మోటర్ ను మల్లన్న గుడికి అందించిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట:ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని పాంబండ గ్రామంలో యాదవుల సంఘం కోరిక మేరకు మల్లన్న గుడి దగ్గర ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి నూతన బోరు మోటర్ ను నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా మల్లన్న గుడి ఆవరణలో బోరు మోటర్ నీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాల చైర్మన్ చంద్ర గౌడ్,ఎంపీపీ కల్లూరి,హరికృష్ణ మండల పార్టీ అధ్యక్షులు రాజారమణ గౌడ్,జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఎండి మన్సూర్,మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ భూమయ్య,పెద్ద గొట్టిముక్ల మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, భీమ్లా తాండ మాజీ సర్పంచ్ చిన్న నాయక్,డీలర్ రాజశేఖర్ గౌడ్,తూప్రాన్ నాగరాజు, గుమ్ముల భాస్కర్,పెద్ద గొల్ల మల్లేష్,అక్కమొల్ల మల్లేష్, అక్కమొల్ల మైసయ్య, రైతు సంఘం అధ్యక్షుడు యాదవ్ సంగం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంత పద్మనాభస్వామి ఆలయం పునః ప్రారంభోత్సవ వేడుకలు..


**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 24** శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.సోమవారం షాద్ నగర్ శ్రీ స్వయంభు శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో నిర్వహించిన ఆలయ పునఃప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ..స్వయంభు అనంత పద్మనాభ స్వామి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నన్ను గెలిపించండి..మీ సేవలో ఉంటా

**బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 24 (సూర్యరేఖ)** ఈ నెల 27న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో నన్ను ఆదరించి గెలిపించాలని,నేను మీ సేవలో ఉంటానని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమయిల్ అంజిరెడ్డి అన్నారు.సోమవారం బిజేపి ముఖ్య నాయకులు,కార్యకర్తలతో స్థానిక తాపీ సంఘం భవనంలో సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...నన్ను గెలిపిస్తే నేను ప్రభుత్వం నుండి వచ్చే వేతనాలతో పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.బలమైన దేశ నిర్మాణానికి నరేంద్రమోడీ నాయకత్వాన్ని సుస్థిరం చేయడానికి రానున్న శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని జడ్పీటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఓటర్లకు పిలుపు ఇచ్చారు.దేశహితం కోసం గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.యావత్ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి గెలుస్తుందని,ఇటీవలి ఢిల్లీలో కూడా గెలుపొంది అధికారం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీని గెలిపిస్తేనే నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని,శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి అవకాశం ఉంటుంది అని కొయ్యల ఏమాజి అన్నారు.ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి,మల్క కొమరయ్యను శాసన మండలికి పంపాలని కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డినీ గెలిపించాలని కోరారు.దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వేంకటేశ్వర గౌడ్,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్,పట్టి కృష్ణ, కార్యదర్శి గోవర్ధన్,రజని,కన్వీనర్ సంతోష్,మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల,సంగీత, స్రవంతి,మండలాల అధ్యక్షులు రామయ్య యాదవ్, సంపత్, శేఖర్, కళ్యాణి, సీనియర్ నాయకులు కేశవరెడ్డి,పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.45 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన బిల్ కలెక్టర్,ప్రైవేట్ అసిస్టెంట్




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 24** ఓ అవినీతి బిల్ కలెక్టర్ మధు,ప్రైవేట్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం రాజేంద్రనగర్ లో చోటు చేసుకుంది.మైలార్ దేవ్ పల్లి రెవెన్యూ బిల్ కలెక్టర్ మధు,ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ రూ.45 వేలు లంచం తీసుకుంటూ సోమవారం వ్యూహాత్మకంగా వ్యవహరించి ఏసీబీ అధికారులకు బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.ఇంటి పన్ను పెంచకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేసి అధికారులకు అడ్డంగా దొరికిపోయారు.రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో ఓ వ్యక్తికి చెందిన భవనానికి ఆస్తి పన్ను తక్కువగా వస్తుంది.ఆస్తి పన్ను పెంచేందుకు బిల్ కలెక్టర్ మధు, అసిస్టెంట్ రమేష్ తో కలిసి బాధితుని భవనం వద్దకు వెళ్లాడు.ఆస్తి పన్ను పెంచొద్దని బాధితుడు బిల్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశాడు.ఆస్తి పన్ను పెంచకుండా ఉండేందుకు మొదట లక్ష రూపాయలు డిమాండ్ చేసి,చివరకు రూ.45 వేలకు ఒప్పందం చేసుకున్నారు. మొదటి విడతగా సోమవారం బాధితులు మైలార్ దేవ్ పల్లి వార్డు కార్యాలయంలో బిల్ కలెక్టర్ అసిస్టెంట్ రమేష్ కు 45 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.తర్వాత కార్యాలయంలోని వారి గదిలో సోదాలు చేసి,కొన్ని దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు.నగదును స్వాధీనం చేసుకుని, ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.గత 15 సంవత్సరాలుగా బిల్ కలెక్టర్ ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ ఇష్టం వచ్చినట్టు లంచాలు తీసుకుంటూ ప్రజలను వేధింపులకు గురి చేశారు.ఏసీబీకి పట్టుబడ్డ విషయం స్థానికంగా పొక్కడంతో బాధితులు హర్షం



వ్యక్తం చేశారు. వారిపై కేసు నమోదు చేసి,హైదరాబాద్ ఏసీబీ కోర్టుకు తరలిస్తామని డీఎస్పీ తెలిపారు.

## సీఎం మీటింగ్ కు తరలిన బెల్లంపల్లి పట్టభద్రులు

**13వ వార్డు ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ తో తరలివెళ్లిన పట్టభద్రులు**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి24(సూర్య రేఖ)**రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పాలనను పూర్తిగా విశ్వసిస్తున్నారని తెలంగాణ ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ అన్నారు. మంచిర్యాలలో జరుగు సీఎం సమావేశానికి ఆయన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లిలోని 13వ వార్డులో ఉన్న పట్టభద్రులను సీఎం మీటింగ్ కు దగ్గరుండి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గడ్డం వినోద్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సేవ కార్యక్రమాలు, ఆరు గ్యారెంటీలు అలాగే పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఒకే ఒక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.ఎమ్మెల్యే మంగళవారం బుగ్గ రోడ్డు ఇనాగరేషన్ చేస్తారని ప్రజలు అందరూ హర్షిస్తున్నారని,అభివృద్ధి అంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోన్సా పాఠశాల విద్యార్థుల అ'పూర్వ' సాయం

**స్నేహితుని పిల్లల పేరు మీద రూ.7 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్**



**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి24(సూర్య రేఖ)** తమతో పాటు చదువుకుని ఇటీవల విద్యుత్ షాక్ కు గురై మిత్రుడు బిల్లా వంశీ మృతి చెందిన నేపథ్యంలో అతని కుటుంబానికి,పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవాలని భావించిన ఆల్ఫోన్సా పాఠశాల పూర్వ విద్యార్థులు సైన్యంగా ఏర్పడి పోస్ట్ ఆఫీసులో వంశీ పిల్లల పేరు మీద రూ.7 లక్షల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన బిల్లా వంశీ గత సంవత్సరం సెప్టెంబర్ 15 వ తేదీన విద్యుత్ షాక్ కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందాడు.వంశీ అకాల మరణంతో చలించిన రామకృష్ణాపూర్ ఆల్ఫోన్సా పాఠశాల 2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏకమై భవిష్యత్తులో స్నేహితుని కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్ని అందించాలని సంకల్పించారు.కష్టమొచ్చిన కుటుంబానికి మేమున్నామంటూ భరోసా కల్పించి ఆర్థికంగా చేయూతనందించి స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.మిత్రుడు వంశీ కుటుంబం,పిల్లల భవిష్యత్తు కోసం నిధుల సేకరణకు సంకల్పించి రూ.7 లక్షల రూపాయలను సేకరించారు.పోగు చేసిన మొత్తాన్ని పోస్టాఫీసులో నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్సీ) పథకంలో డిపాజిట్ చేసిన బాండ్ ను వంశీ భార్య స్రవంతికి అందజేసి కుటుంబానికి మనోధైర్యం,భరోసా ఇచ్చారు.ఇంత భారీ మొత్తంలో విరాళాలు సేకరించిన తీరు,సేవా భావం,స్నేహితుల మధ్య ఉన్న అనుబంధాన్ని కొనియాడుతూ పూర్వ విద్యార్థులు కూడా ఈ దిశగా ఆలోచిస్తే ఎన్నో కుటుంబాలను ఆదుకున్న అవుతారని,పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆల్ఫోన్సా పాఠశాల పూర్వ విద్యార్థుల తీరును పలువురు అభినందించారు.

## నేడు మైలార్దేవ్ పల్లి,హిమాయత్ సాగర్,శంషాబాద్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్/బండ్లగూడ/శంషాబాద్,ఫిబ్రవరి 24** మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో గ్రీన్ విచ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీనివాస్ తెలిపారు.ఎండిపల్లి,బృందావన్ కాలనీ,పల్లె చెరువు, బండ్లగూడ, బి.కె.పురం, అబ్దుల్లాకాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శుభాన్ కాలనీ ఫేస్ 1,2, మిలాన్ కాలనీ, రహమత్ కాలనీ కొంత భాగం,రాజీవ్ గాంధీ నగర్,పటేల్ నగర్,రహమత్ కాలనీ,అబ్దుల్లా కాలనీ,కింగ్స్ ఎవెన్యూ,అలీ నగర్, పల్లెచెరువు,మొగల్ కాలనీ,ప్రగతికాలనీ,టాటానగర్, తమిళ్ బస్తి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**హిమాయత్ సాగర్ లో..**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మంగళవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని తిరుమలా గార్డెన్,బండ్లగూడ గ్రామం, శివాలయం గుడి,ఆర్మీ పద్మశ్రీ హిల్స్,మాపిల్ టౌన్-2, పావని హార్మోన్స్,సాయిశక్తి,ప్రశాంత్ నగర్, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

**శంషాబాద్ లో..**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు వివిధ విద్యుత్తు పనుల నిర్వహణ,చెట్ల కొమ్మల తొలగింపు పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. సీఎస్కేకాలనీ,రాఘవేంద్రకాలనీ,శ్రీ బాలాజీ టౌన్ షిప్,రాల్లగూడ,ప్రకాష్ నగర్,యాదవ్స్ కాలనీ,పోర్ట్ గ్రాండ్,శ్రీనివాసకాలనీ,ఆదర్శనగర్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

సూర్య



# మంచిర్యాల సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**బెల్లంపల్లి,ఫిబ్రవరి24(సూర్య రేఖ)** ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్,కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వుట్కూరి ఎన్నికల ప్రచారంలో భాగంగా నస్పూర్ కలెక్టరేట్ ఎదురుగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు,కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో పట్టబద్దుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభకు ముఖ్య అతిథిగా వచ్చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు శ్రీధర్ బాబు,సీతక్క పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్,ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్,ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్ రావు,గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టబద్దుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి,మంచిర్యాల జిల్లాలో చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాలలో 24 వేల పట్టబదులు ఉన్నారన్నారు. ఇక్కడున్న సంఖ్యను చూసుకుంటే ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టబద్దులను కోరారు.గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. రానున్న రోజులలో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రాణాలికను సీఎం రేవంత్ రెడ్డి సిద్దం చేస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి కృషితో బెల్లంపల్లి మండల్ కన్నాల గ్రామపంచాయతీలో 50 సంవత్సరాల నుండి బుగ్గ రాజజేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే అటవీ మార్గంలో రోడ్డు లేక మహా శివరాత్రి పర్వదినాన జరిగే జాతరకు ప్రజలు, ప్రయాణికులు సైతం,ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు.బెల్లంపల్లి ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు వేయించి చరిత్రలో చిరకాలం గుర్తుండి పోయే విధంగా కృషిచేసిన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.బెల్లంపల్లి నియోజకవర్గంలో వేమనపల్లి,తాండూర్,నేన్నల్ మండలాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో జూనియర్ కాలేజీలు మంజూరు చేశారని పేర్కొన్నారు. పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ధరణి ఆపరేటర్ల కనుసైగలో రాయికోడ్ రెవెన్యూ సిబ్బంది

**ఆందోల్,ఫిబ్రవరి24(సూర్య రేఖ)** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియోజకవర్గం రాయికోడ్ మండలం తహసీల్దార్ కార్యాలయం లంచాలకు అడ్డాగా మారిందని రైతులు వాపోతున్నారు.పేద ప్రజల భూములకు కొందరు ధరణి ఆపరేటర్లు భూమి స్లాట్ బుక్ కాకుండా లాక్ వేసి అమాయక ప్రజలకు,రైతులకు మోసం చేస్తూ మధ్యవర్థులకు అడిగినంత డబ్బులు ముట్టచెబితే వాళ్లే లాక్ తీసి భూమి రిజిస్ట్రేషన్ చేయిస్తారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదంతా కొంతమంది ధరణి ఆపరేటర్ల కనుసైగల్లో జరుగుతుందని తెలుస్తుంది.నల్లంపల్లికి చెందిన బేగరి సంగీత భూమిని ధరణి స్లాట్ బుక్ చేసి, వారే లాక్ చేసి తిరిగి వారే డబ్బులకు మాట్లాడుకొని తీసేసి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని సమాచారం.అయితే ఈ విషయాన్ని ఎమ్మార్వోకు ఫిర్యాదు చేస్తే తమకు తెలియదని సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందని స్థానికులు అంటున్నారు.దీంతో పాటు నాయబ్ తహశీల్దార్ చెప్పిందే మండలంలో వినాలి లేదంటే కస్సు బస్సు మంటాడని సమాచారం.కొంతమంది ఏజెంట్ లను పెట్టుకొని ప్రోహిబేట్ ల్యాండ్ ఫైల్ కు లక్షలలో లంచాలు తింటున్నాడని ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.జమాల్పూర్ కు సంబంధించిన భూమికి ఎకరాకు చొప్పున లంచాలు ఎవరిస్తే వారికి వారిపై చేయించడం ఆయన తతంగం ఇప్పటివరకు కొన్ని వందల పైలకు లక్షల కొద్ది ముట్టినట్లు ఆరోపణలు చాలా ఉన్నాయి.కావున అతనిపై ఉన్నతాధికారులు ఒక కమిటీ వేసి అతని లావాదేవీలను,అతని బినామీలను గుర్తించి చట్టపరంగా చర్య తీసుకుని వెంటనే విధుల నుండి తొలగించి వేరే నాయబ్ తాసిల్దారును నియమించాలని రైతులు వేడుకుంటున్నారు.అతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వీరభద్రేశ్వర దేవస్థాన కమిటీ సన్మాన సభ కార్యక్రమానికి వచ్చినప్పుడు తెలియజేయడం జరిగిందని,అతన్ని వెంటనే విధుల నుండి తొలగించి పేద ప్రజలైన రైతులకు న్యాయం చెసే అధికారిని నియమించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



# సమస్యల పరిష్కారం కోసమే 'ప్రజావాణి'..

## ప్రజావాణికి 7 ఫిర్యాదులు..

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 24** సమస్యల సత్వర పరిష్కారం కోసమే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ అన్నారు. సోమవారం డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు 7 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఎలక్ట్రికల్ 3,ఒక్కొక్కటి ఇంజినీరింగ్,పట్టణ ప్రాథమిక విభాగానికి ఒకటి,శానిటేషన్, వీధిదీపాల సమస్యపై ఒక ఫిర్యాదు చొప్పున దరఖాస్తులు స్వీకరించారు.సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ ఫిర్యాదుదారులతో మాట్లాడారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తు న్నామని వెల్లడించారు.ప్రజలు నమ్మకంతో అందిస్తున్న అర్జీలను వెంటనే పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ప్రజావాణిని వినియోగించుకోవాలని సూచించారు.ఇప్పటి వరకు అందిన అన్ని ఫిర్యాదులను పరిష్కరించామన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## ఆస్తి కోసం సోదరుడి హత్య

**కరీంనగర్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడకు చెందిన జంగిలి బసవయ్యకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. అందరికీ వివాహాలయ్యాయి. బసవయ్య కుమారుడు శ్రీనివాస్ ఆర్టీఏ ఏజెంట్‌గా పనిచేసేవాడు. మరో కుమారుడు గతంలోనే మరణించాడు. ముగ్గురు కూతుళ్లల్లో పెద్ద కుమార్తె భారతపు వరలక్ష్మి భర్త చనిపోవడంతో 22 ఏళ్లుగా పుట్టింట్లోనే తండ్రి దగ్గర ఉంటోంది. చిన్న కుమార్తె వొడ్నాల శారద కూడా భర్తను వదిలేసి తండ్రి వద్దే పుట్టింట్లో ఉంటోంది. ఈ ఇద్దరు బసవయ్యకున్న ఆస్తిలో భాగంగా ఇంటిపక్కనే ఉన్న వంద గజాల స్థలాన్ని తమకివ్వాలని తండ్రిని బలవంతం చేస్తున్నారు. కానీ, వందగజాల భూమిని కొడుకు శ్రీనివాస్‌కే రాసిస్తానని తండ్రి చెప్పడంతో.. అప్పట్నుంచీ గొడవ మొదలైంది. దాంతో వరలక్ష్మి, శారదా ఇద్దరూ కలిసి కోర్ట్ మెట్లెక్కారు. ఇప్పటికే ఈ కేసు కోర్టులో నడుస్తోంది.శ్రీనివాస్ ప్రస్తుతం హనుమాన్ వాడలో కిరాయి ఉంటుండగా.. ఆదివారం వేళ తల్లిదండ్రులను చూడ్డానికి పోచమ్మవాడలోని సొంత ఇంటికి వచ్చాడు. తండ్రితో మాట్లాడుతున్న క్రమంలో వరలక్ష్మి, శారదా కూడా మధ్యలో ఎంటరయ్యారు. దాంతో భూమి విషయంలో మాటామాటా పెరిగింది. ఇద్దరు చెల్లెళ్లు కట్టెలందుకుని రోడ్డుమీదకు ఈడ్చి శ్రీనివాస్‌ను చితకబాదారు. దాంతో తలపైన గాయాలైన శ్రీనివాస్ అక్కడికక్కడే మూర్ఛబోగా? ఆసుపత్రికి తరలించారు. కానీ, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందడంతో ఈ ఘటన జగిత్యాలలో సంచలనంగా మారింది.పోచమ్మవాడలో ఉన్న వందగజాల స్థలం విలువ సుమారు 20 లక్షల వరకూ ఉండొచ్చునేమో. కానీ, నిత్యం కలిసుండే ఒకే కుటుంబంలో పట్టువిడుపుల్లేకుండా? కాంప్రమైజ్ అవ్వకుండా? ఒకరినొకరు అర్థం చేసుకునే పరిస్థితుల్లేకుండా నిత్యం గొడవ పడటం.. అది కాస్తా ముదిరి ప్రాణాలపైకే తేవడం బసవయ్య కుటుంబంలో తీవ్రవిషాదాన్ని రేపింది. మృతుడు శ్రీనివాస్ భార్య ఫిర్యాదు మేరకు వరలక్ష్మి, శారదపై పోలీసులు మర్డర్ కేసు నమోదు చేశారు. మరోవైపు, నిందితులు వరలక్ష్మి, శారదా పోలీసుల ముందు లొంగిపోయారు. మొత్తంగా సభ్యసమాజం నివ్వెరబోయేలా చేసిన ఈ ఘటన మానవ సంబంధాలు రాను రాను ఎంతలా మసకబారిపోతున్నాయో చూపించింది.

## ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి:

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ :** రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.
ఎండల తీవ్రత, జాగ్రత్త చర్యలపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో నీటిని కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువసార్లు నీళ్లు తాగేలా చూడాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని అన్నారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి నిమ్మరసం అందించాల్సిందిగా నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేయాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే నిలిపివేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. వేసవిలో మొక్కలకు మల్చింగ్ చేసి సంరక్షించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు ఏమి చేయాలో ఏమి చేయకూడదో సూచించే పోస్టర్లను జన సందోహం ఉండే ప్రాంతాల్లో అతికించాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్సులో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత కారణంగా మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడితే 108కి కాల్ చేయాలన్నారు. ప్రజలు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, మసాలా పదార్థాలు తగ్గించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.
ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి

### వైస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి

**దేవనకొండ :** అలారుదిన్నె లో విలేఖరుల తో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వర్షాలు లేక పంటలు దెబ్బతిన్న రైతులను ఆదు కోవాలని వైస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏటా సీజన్కు ముందే పెట్టుబడి సాయంగా రూ.13,500 అందజేసి అన్నదాతకు అండగా నిలిచింది అన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటినా ఇప్పటి వరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయలేదు అన్నారు . విత్తనాలు, రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులకు అప్పులు చేసి రైతులు పంటలు సాగు చేసారు అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం అని రైతులకు ఆశ చూపారు అన్నారు.

## వేసవిలో చలివేంద్రాలు ఎంతో ఉపయుక్తం..

**వీర్ ఆర్ 4 సహయోగ చారిటబుల్ ట్రస్ట్**


**మణికొండ,ఫిబ్రవరి 24** వేసవిలో చలివేంద్రాలు ఎంతో ఉపయుక్తమని వీఆర్ ఫర్ సహయోగ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు అన్నారు.వీఆర్ 4 సహయోగ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత సంవత్సరం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 9 కూడళ్లలో రహదారి బాట సారుల సౌకర్యార్థం ఉచిత మంచినీటి సరఫరార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మున్సి పాలిటీ నాయకుల సహాయ సహకారాలతో ఈ సంవత్సరం అదనంగా అవసరమున్న 5 కూడళ్లలో ప్రజా సంక్షేమం దృష్ట్యా వారి సౌకర్యార్థం మొత్తంగా 14 కుడళ్లలో ఉచిత మంచినీటి సరఫరా చేయడానికి చాలివేంద్రాల ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.ఈ విషయమై మున్సిపల్ కమిషనర్,సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేసి వారి అనుమతులు మంజూరు చేసిన వెంటనే ఉచిత త్రాగు నీటి సరఫరా మొదలు పెడతామని తెలిపారు.



# 'స్పిరిట్' కోసం స్టార్ డైరెక్టర్ పక్కా ప్లాన్!



ప్రభాస్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్. దాదాపు అందరూ హీరో ఒకటి తర్వాత ఒకటి అంటూ సినిమాలు చేస్తుంటే డార్లింగ్ హీరో మాత్రం ఒకేసారి రెండు మూడు మూవీస్ చేస్తున్నాడు. అయినా సరే టైమ్ సరిపోవట్లేదు. అలాంటిది ఇప్పుడు ప్రభాస్ కి డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కొన్ని స్ట్రిక్ట్ కండీషన్స్ పెట్టాడట! బాహుబలి హిట్ తర్వాత ప్రభాస్ వరస సినిమాలు చేస్తున్నాడు. అలా సాహో, రాధేశ్యామ్, ఆదిపురుష్, సలార్, కల్కి 2898 ఏడీ చిత్రాల్ని రిలీజ్ చేశాడు. దేశవ్యాప్తంగా వేలకోట్ల వసూళ్లు కొల్లగొట్టాడు. ప్రస్తుతం రాజాసాబ్, ఫౌజీ (వర్కింగ్ టైటిల్) ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు చిత్రాలూ ఈ ఏడాదిలోనే రిలీజ్ చేయాలనే ప్లాన్ లో ఉన్నారు. అందుకు తగ్గట్లే షూటింగ్ జరుగుతోంది. మరోవైపు 'యానిమల్' తర్వాత డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా.. ప్రభాస్ తో 'స్పిరిట్' చేయాలి. లెక్క ప్రకారం జనవరి నుంచే షూటింగ్ ప్రారంభం కావాలి. కానీ ప్రభాస్ షూటింగ్స్ వల్ల స్పిరిట్ ఆలస్యమవుతూ వస్తోంది. అయితే ఒక్కసారి ఈ ప్రాజెక్ట్ మొదలుపెడితే మరొకటి చేయకూడదని సందీప్.. ప్రభాస్ కి చెప్పాడట. దీంతో చేతిలో ఉన్న రాజాసాబ్, ఫౌజీ చిత్రాల్ని పూర్తి చేసి.. మే నెల నుంచి ప్రభాస్ స్పిరిట్ సెట్స్ పైకి వస్తాడట. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ అంతా పూర్తయిందని.. ఒక్కసారి ప్రభాస్ వస్తే ఆపకుండా షూటింగ్ చేసి పూర్తి చేస్తారని టాక్. ఈ మూవీలో ప్రభాస్.. పోలీస్ గా కనిపించబోతున్నాడని ఇదివరకే సందీప్ చెప్పాడు.



# నాని ఇంత వయలెన్సా.. టీజర్ చూశారా?

హీరో నాని అంటే పక్కంటి కుర్రాడి తరహా పాత్రలతో బాగా ఫేమ్ తెచ్చుకున్నాడు. కానీ ఈ మధ్య కాలంలో మాస్ సినిమాలు చేస్తూ తనలో డిఫరెంట్ యాంగిల్ పరిచయం చేస్తూ వస్తున్నాడు. దసరా, సరిపోదా శనివారం చిత్రాలు.. ఆ తరహా ప్రయత్నాలే. ఇప్పుడు వాటిని మించిపోయేలా బ్రూటల్ మాస్ చూపించబోతున్నాడు. నాని ప్రస్తుతం 'హిట్ 3' చేస్తున్నాడు. ఈ ఫ్రాంచైజీలో ఇదివరకే రెండు మూవీస్ వచ్చాయి. విశ్వక్ సేన్, అడివి శేష్ హీరోలుగా నటించిన ఈ చిత్రాలు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకున్నాయి. మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కథలతో వీటిని తెరకెక్కించారు. వీటిని నిర్మించిన నాని.. మూడో భాగాన్ని నిర్మిస్తూ హీరోగా నటించాడు. ఇతడి పుట్టినరోజు సందర్భంగా ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. 'హిట్ 3' సినిమా చాలా వయలెంట్ గా ఉంటుదని నాని కొన్నాళ్ల క్రితమే చెప్పాడు. అందుకు తగ్గట్లే టీజర్ ఉంది. లాఠి పట్టుకుంటే రెచ్చిపోయే అర్జున్ సర్కార్ అనే పోలీస్ గా కనిపించాడు. వైట్ కోట్ తో ఓ వ్యక్తిని చంపే సీన్ అయితే భయం కలిగించింది. టీజరే ఇలా ఉందంటే సినిమా ఇంకెలా ఉండబోతుందో అర్థమైపోతుంది. మే 1న థియేటర్లలోకి రాబోతుంది. శైలేష్ కొలను దర్శకుడు కాగా.. మిక్కీ జే మేయర్ సంగీతమందించాడు. 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్.



# హై యాక్షన్ డ్రామాగా ఆర్య 'మిస్టర్ ఎక్స్'

ప్రముఖ తమిళ నటుడు ఆర్య నటించిన భారీ యాక్షన్ మూవీ 'మిస్టర్ ఎక్స్' దేశాన్ని న్యూక్లియర్ వార్ నుండి కాపాడటం కోసం ఎవరికీ తెలియని సైనికులుగా కాపలాకాసే ఓ యాక్షన్ టీమ్ కథ ఇది. ఆర్యతో పాటు గౌతమ్ కార్తీక్ మంజు వారియర్ శరత్ కుమార్ అనఘ, అతుల్య, జయప్రకాశ్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. 'ఎఫ్.ఐ.ఆర్.' మూవీ తర్వాత మనూ ఆనంద్ డైరెక్ట్ చేసిన ఈ మూవీని 'లబ్బర్ పందు' మూవీ నిర్మాణ సంస్థ ప్రిన్స్ పిక్చర్స్ ప్రొడ్యూస్ చేస్తోంది. తాజాగా ఈ సినిమా తెలుగులో టీజర్ విడుదలైంది. దేశానికి సంబంధించిన రహస్యాలను కాపాడటంతో పాటు... పరాయి దేశాల నుండి పొంచి ఉన్న ముప్పును అధిగమించడం కోసం ఎక్స్- ఫోర్స్ ఏం చేసిందనే అంశం ప్రధానంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఈ హై యాక్షన్ డ్రామాలో కాస్తంత ఫ్యామిలీ సెంటిమెంట్ కూ చోటు ఉందని టీజర్ చూస్తే అర్థమౌతోంది. అతి త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ చెబుతున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,